Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699


# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU


ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 136 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

గురువారం, 4 - 12 - 2025

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం: 2015

## రైతన్నా...మీకోసం





**నల్లజర్ల, (రాజధాని వార్తలు):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయుడు బుధవారం తూర్పు గోదావరి జిల్లా, గోపాలపురం నియోజకవర్గం, నల్లజర్లలో నిర్వహించిన రైతన్నా...మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. నల్లజర్ల చేరుకున్న ముఖ్యమంత్రికి మంత్రులు, ఎమ్మెల్యే, అధికారులు స్వాగతం పలికారు. నల్లజర్ల రైతాంగం సాగు చేస్తోన్న అంతర్ పంటలను సీఎం పరిశీలించారు. రైతులతో నిర్వహించిన ముఖాముఖిలో పాల్గొని వారి నుంచి సాగు వివరాలను తెలుసుకుని పలు సూచనలు చేశారు. అనంతరం రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మెరుగైన సాగు విధానాలను పాటించిన రైతులను సన్మానించారు.

## తెలంగాణ రైజింగ్‌కు ప్రధాని మోడీకి ఆహ్వానం

**- రాజ్‌నాథ్ సహా పలువురు కేంద్రమంత్రులకు ఇన్విటేషన్ - భట్టితో కలసి ఆహ్వానించిన సిఎం రేవంత్ - దేవుళ్లపై వ్యాఖ్యలను వక్రీకరించారని ఆగ్రహం**




**న్యూఢిల్లీ:** దేశ రాజధాని దిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలసి ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఈ నెల 8, 9 తేదీల్లో నిర్వహించే 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్'కు ప్రధాని మోదీని ఆహ్వానించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ప్రధాని మోదీకి సీఎం విజ్ఞప్తి చేశారు. తులంగాణ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్- బెంగళూరు-చెన్నై బుల్లెట్ రైలు ఇవ్వాలని కోరారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ విస్తరణకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని అభ్యర్థించారు. పలువురు కేంద్ర మంత్రులతో పాటు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలను కలిసిన సీఎం సమ్మిట్‌కు ఆహ్వానించారు. కాగా, మంగళవారం రాత్రి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గేను సీఎం రేవంత్‌రెడ్డి కలిసి గ్లోబల్ సమిట్‌కు రావాలని కోరారు. తరవాత సిఎం రేవంత్ మీడియాతో చిట్‌చాట్‌లో..తెలంగాణలో పదేళ్ల తన నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హిందూ సమాజంలాంటిదే కాంగ్రెస్ అని డీసీసీ అధ్యక్షులకు చెప్పానని సిఎం వివరించారు. పార్టీ నేతగా ఎలా పనిచేయాలనేది వివరించే క్రమంలో చెప్పానన్నారు. జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ కోల్పోవడంతో భాజపా దీన్ని వివాదం చేస్తోందని మండిపడ్డారు. పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన వ్యాఖ్యలను ఎడిట్ చేసి ప్రచారం చేస్తున్నారని విపక్షాలపై మండిపడ్డారు. ఉత్తర భారతంలోనూ తనను పాపులర్ చేస్తున్నందుకు సంతోషమని వ్యాఖ్యానించారు. తాను కాంగ్రెస్ పార్టీలో అంతర్గతంగా మాట్లాడిన విషయాల్లో ముందు వెనక కట్ చేసి కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లు తెలంగాణలో తన నేతృత్వంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని స్పష్టం చేశారు. హిందూ దేవుళ్లు, హిందూ సమాజంలాంటిదే కాంగ్రెస్ అని కొత్తగా ఎన్నికైన తమ పార్టీ జిల్లా అధ్యక్షులకు చెప్పినట్లు వివరించారు. సమావేశంలో పార్టీ నాయకుడిగా ఎలా పనిచేయాలో తాను చెప్పినట్లు తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ డిపాజిట్ కోల్పోవడంతో ఈ విషయాన్ని పెద్దదిగా చేసి వివాదాస్పదం చేస్తోందని ధ్వజమెత్తారు. హిందూ దేవుళ్లు మూడు కోట్ల మంది ఉన్నారని పలు సారూప్యతలు కలిగిన దేవుళ్లు ఉన్నారని తాను చెప్పానని అన్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ కూడా హిందూ సమాజం లాంటిదేనని అని పోలుస్తూ తాను వ్యాఖ్యానించానని స్పష్టత ఇచ్చారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు పలు కీలక అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారంపిసిసి సమావేశంలో దిశానిర్దేశం చేశారు. ఈ క్రమంలో సీఎం మాట్లాడిన మాటలను కొంతమంది సోషల్ మీడియాలో వక్రీకరించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై సీఎం రేవంత్‌రెడ్డి క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని ప్రధాని మోడీని కోరాను.. మీరు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుజరాత్ రాష్ట్ర అభివృద్ధికి నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ సహకరించారని తెలిపాం.. అలాగే, రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధాని మోడీకి పలు వినతులు చేశాం.. ఆర్ఆర్ఆర్ సౌత్ ప్రాజెక్టుకు అనుమతులు, నిధులు ఇవ్వాలని ప్రధాన మంత్రిని కోరామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇక, డిసెంబర్ 8, 9న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అశ్విని వైష్ణవ్, మనోహర్ లాల్ ఖట్టర్, సోనియా గాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలకు సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆహ్వానించారు. అలాగే, భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధి, ఆదాయ వృద్ధి లక్ష్యంగా రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ గురించి వివరించిన ఆహ్వాన పత్రికను వారికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేశారు.

## నేటి నుంచి కృష్ణా తరంగాలు



**మచిలీపట్నం, (రాజధాని వార్తలు):** కృష్ణ యూనివర్సిటీ నందు కృష్ణ తరంగు 2025 సాంస్కృతిక కార్యక్రమాన్ని ఈ నెల 4, 5, 6 తేదీలలో నిర్వహిస్తున్నట్లు కృష్ణ విశ్వవిద్యాలయ ఉపకులపతి కూన రాంజీ తెలిపారు. యూనివర్సిటీ పరిధిలోని 144 కాలేజీలలో నుండి విద్యార్థులు కృష్ణ తరంగాలు అని సాంస్కృతిక ఉత్సవంలో పాల్గొననున్నట్లు, ఒక్కొక్క కాలేజీ నుంచి 28 రకాల పోటీలలో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. కృష్ణా తరంగాలు సాంస్కృతిక కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు, రాష్ట్ర గనులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ పాల్గొంటారని తెలిపారు. కృష్ణ యూనివర్సిటీ ఉపకులపతి రాంజీ మాట్లాడుతూ, విశ్వవిద్యాలయంలో విద్యను అభ్యసించే విద్యార్థులలో సాంస్కృతిక సృజనాత్మకత శక్తిని నైపుణ్య విలువలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కళాశాలలో విద్యను అభ్యసించే విద్యార్థుల మధ్య స్నేహపూర్వక సంబంధాలు పెంపొందించుకునేందుకు నైపుణ్య విలువలను అందిపుచ్చుకునేందుకు ఈ కార్యక్రమం వారధిగా ఉంటుందని తెలిపారు. కృష్ణ తరంగాలు ఉత్సవంలో గెలుపొందిన విద్యార్థుల టీములను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పోటీలకు సంసిద్ధం చేసేందుకు వీలుగా చర్యలు చేపట్టామని తెలిపారు. సౌత్ స్టేట్స్ నుండి ఒక్కొక్క రంగంలో 28 టీములు పోటీ పడతాయని, సోలో నుండి 49 సభ్యులను పరిమితం చేస్తూ గ్రూపులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యూనివర్సిటీని అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వ పథకమైన పీఎం పూర్ణోదయ నుండి 45 కోట్ల రూపాయల అంచనాలను కేంద్ర విద్యా శాఖకు పంపడం జరిగిందని తెలిపారు.

## జగన్ హయాంలో భూ రికార్డులుతారుమారు: సీఎం చంద్రబాబు ఫైర్



**తూర్పుగోదావరి జిల్లా, (రాజధాని వార్తలు):** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో వ్యవసాయం అస్తవ్యస్థం అయ్యిందని విమర్శలు చేశారు. బుధవారం తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గంలోని నల్లజర్ల లో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. అనంతరం మీడియాతో ప్రసంగించారు సీఎం చంద్రబాబు.

**వైసీపీ హయాంలో భూములు కబ్జా చేయడానికి 22ఏ విధానం..**

వైసీపీ హయాంలో భూ రికార్డులు తారుమారు చేశారని ఆరోపించారు. ఇష్టం ఉంటే భూరికార్డులు అలాగే ఉంచారని.. భూములు కబ్జా చేయాలనుకుంటే 22ఏ విధానం అనుసరించారని ఆరోపించారు. వైసీపీ నేతలు ప్రభుత్వ భూములను ఆక్రమించారని విమర్శించారు. గత జగన్ ప్రభుత్వం పశువులకు దాణా కూడా ఇవ్వలేదు. వైసీపీ అక్రమాలను అరికట్టేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పవన్ కల్యాణ్‌లతో కూటమి కట్టి ఎన్నికలకు వెళ్లామని గుర్తు చేశారు. చరిత్రలో ఎప్పుడు లేనంతగా రికార్డు సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. 90 శాతం సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని గుర్తుచేశారు. మొదటగా రైతుల సమస్యలు పరిష్కరించాలని అనుకున్నామని దాని తర్వాత మిగతా సమస్యలపై దృష్టి సారించామని తెలిపారు. వ్యవసాయంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తోందని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. 'వ్యవసాయం ద్వారా రాష్ట్రానికి ఆరు శాతం ఆదాయం వస్తుంది. వ్యవసాయంలో ఖర్చులెక్కువ ఆదాయం తక్కువ. వ్యవసాయమే మన బలం..ఈ రంగంలో అనేక సమస్యలు వస్తున్నాయి. వ్యవసాయంలో జూదం వద్దు. సమస్యలు అన్ని ఒకేసారి పరిష్కారం అయిపోతాయని భావించి ముందుకు వెళ్తే, నష్టపోయే పరిస్థితి వస్తుంది. రైతుల్లో కూడా మార్పు రావాలి. మేము రూపాయి ఇస్తే, మీరు రుపాయి ఖర్చుపెట్టాలి. చదువుకునే పిల్లలు కూడా వ్యవసాయం అంటే పొలాల నుంచే నేర్చుకోవాలి. ప్రస్తుతం వ్యవసాయ పనులు చేయడానికి ప్రజలు ముందుకు రావడం లేదు.. అందుకే యాంత్రీకరణ జరగాలి. మీరు పండించే పంట విలువ ఇక్కడ పరిస్థితిపై ఆధారపడి ఉండదు. ఇతర దేశాలు, ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలపై ఆధారపడి ఉంటాయి. రైతులకు గిట్టుబాటు ధర రావాలి.. ఆదాయం పెరగాలి. ఇప్పుడు ఉభయ గోదావరి జిల్లాల వాసులతో పాటు రాయలసీమ వాసులకు డయాబెటిస్ వస్తోంది. రాష్ట్రాన్ని ఒక మోడల్ స్టేట్‌గా మారుస్తాం. విశాఖపట్నం సమ్మిట్‌లో ఎప్పుడూ రానంత పెట్టుబడులు వచ్చాయి' అని సీఎం పేర్కొన్నారు..

## పాయకరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన హోం మంత్రి అనిత



**పాయకరావుపేట, (రాజధాని వార్తలు):** పాయకరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని హఠాత్తుగా తనిఖీ చేసిన హోం మంత్రి అనిత, అక్కడి వైద్యులు మరియు సిబ్బంది పనితీరుపై తీవ్రమైన అసంతృప్తి వ్యక్తం చేశారు. డ్యూటీలో ఉండాల్సిన డాక్టర్ అందుబాటులో లేకపోవడం, విధులకు హాజరైన నర్స్ రిజిస్టర్‌లో సంతకం పెట్టక పోవడం, యూనిఫార్మ్‌లో లేకపోవడం వంటి అంశాలను మంత్రి ప్రశ్నించారు. హాస్పిటల్‌లోని ల్యాబ్, వార్డులు, అందుబాటులో ఉన్న మందులు, అలాగే ఓపీ సేవలను స్వయంగా పరిశీలించారు. హాస్పిటల్ పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా లేకపోవడం ఆమెను మరోసారి ఆగ్రహానికి గురిచేసింది.వెంటనే అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారితో టెలిఫోన్ ద్వారా మాట్లాడిన మంత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మరియు సిబ్బందికి తక్షణమే షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ కోరాలని ఆదేశించారు. అదేక్రమంలో హాస్పిటల్ చుట్టుపక్కల ఉన్న ఆక్రమణలను పరిశీలించి, వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను హోం మంత్రి అనిత ఆదేశించారు.

## జర్నలిస్టుల మహా ధర్నా గ్రాండ్ సక్సెస్







**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** పన్నెండేండ్లుగా నిర్లక్ష్యానికి గురవుతున్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ... మాసాబ్ ట్యాంక్‌లోని సమాచార కమిషనర్ కార్యాలయం ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం నాడు జరిగిన మహా ధర్నా అనూహ్యరీతిలో విజయవంతం అయ్యింది. టీయూడబ్ల్యూజే పిలుపుపై స్పందించి, రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తో పాటు రాష్ట్ర నలుమూలల నుండి ఎంతో ఉత్సాహంగా, భారీగా జర్నలిస్టులు తరలి రావడం విశేషం. జర్నలిస్టుల నినాదాలతో మహానగరం రోడ్లన్నీ దద్దరిల్లాయి. సమాచార శాఖ చరిత్రలో, ఆ కార్యాలయం వద్ద ఇంత పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు ధర్నా చేయడం ప్రప్రథమని పోలీసు అధికారులతో సహా పలువురు సీనియర్ పాత్రికేయులు చర్చించుకోవడం విశేషం. ఈ మహా ధర్నాకు యూనియన్ అనుబంధ సంస్థలైన తెలంగాణ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్, తెలంగాణ వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్, తెలంగాణ చిన్న, మధ్య తరగతి పత్రికల సంఘం, మహిళా జర్నలిస్టుల విభాగం, తెలంగాణ ఉర్దూ జర్నలిస్టుల సమాఖ్యలతో పాటు హైదరాబాద్ ప్రెస్ క్లబ్, జూబ్లీహిల్స్ హౌజింగ్ సొసైటీ, జవహర్ లాల్ హౌసింగ్ సొసైటీ, టీజేఏలు సంపూర్ణ మద్దతును ప్రకటించి మహా ధర్నాలో భాగస్వామ్యమయ్యాయి. టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన ఈ మహా ధర్నాలో, ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, ఎం.ఏ.మాజీద్, జాతీయ కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కె.సత్యనారాయణ, నగునూరి శేఖర్, చిన్న పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయ్ కుమార్ రెడ్డి, రమేష్, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గంగాధర్, కె.ఎన్.హరి, వీడియో జర్నలిస్టుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగరాజు, హరీష్, జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గోపరాజు, హెచ్.యూ.జే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్, హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు ఏ.రాజేష్, ఉర్దూ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గౌస్, సీనియర్ మహిళా జర్నలిస్టులు విమల, అత్తలూరి అరుణ, వాకటి మంజుల, కళ్యాణం రాజేశ్వరీ తదితరులు మాట్లాడారు.

# వి ఎస్ యూలో 'ఏఐ ఇంటిగ్రేషన్' పై రెండవ రోజు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ విజయవంతం








**నెల్లూరు, (రాజధాని వార్తలు):** విక్రమ సింహపురి యూనివర్సిటీ (VSU) లోని కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "AI Integration in Teaching Leaming & Research" (బోధన మరియు పరిశోధనలో ఏఐ అనుసంధానం) అనే అంశంపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (FDP) రెండవ రోజుకు చేరుకుంది. ఈ శిక్షణా కార్యక్రమంలో బోధన మరియు పరిశోధన రంగాలలో కృత్రిమ మేధస్సు (AI) ను అనుసంధానించడం యొక్క ప్రాముఖ్యతపై ప్రముఖులు ప్రసంగించారు.

ముఖ్య వక్త ఆచార్య కే. శ్రీనివాస్ ప్రసంగం

భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ (NIEPA) లోని ఐసీటీ & ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ హెడ్, ఆచార్య కే. శ్రీనివాస్ ముఖ్య వక్తగా హాజరై, నేటి విద్యా వ్యవస్థలో AI అనుసంధానం యొక్క ఆవశ్యకతపై కీలక అంశాలను వివరించారు.

బోధనలో కృత్రిమ మేధస్సు పాత్ర:

వ్యక్తిగత అభ్యాసం (Personalized Learning): విద్యార్థుల వ్యక్తిగత అవసరాలు, వేగం మరియు సామర్థ్యాలకు అనుగుణంగా బోధనా పద్ధతులను AI ఎలా మార్చగలదో ఆయన వివరించారు.

ఇంటెలిజెంట్ ట్యూటరింగ్ సిస్టమ్స్: సందేహాలను పరిష్కరించే, అభ్యాస మార్గాలను సూచించే AI-ఆధారిత సాధనాల గురించి చర్చించారు.

అసెస్‌మెంట్స్ మరియు ఫీడ్‌బ్యాక్: మూల్యాంకన ప్రక్రియను వేగవంతం చేయడం, జవాబు పత్రాలను తనిఖీ చేయడం మరియు విద్యార్థులకు తక్షణమే, సమర్థవంతంగా ఫీడ్‌బ్యాక్ అందించడంలో AI పాత్రను నొక్కి చెప్పారు.

పరిశోధనలో ఏఐ సాధనాల వినియోగం:

డేటా విశ్లేషణ: పరిశోధనా డేటాను వేగంగా మరియు కచ్చితంగా విశ్లేషించడానికి AI మరియు మెషిన్ లెర్నింగ్ (ML) నమూనాలను ఉపయోగించడంపై దృష్టి సారించారు.

సాహిత్య సమీక్ష: పరిశోధనా పత్రాలను మరియు సంబంధిత సమాచారాన్ని సమర్థవంతంగా శోధించడానికి, వర్గీకరించడానికి మరియు సారాంశం (Summarize) చేయడానికి AI సాధనాలను ఉపయోగించడం వివరించారు.

కొత్త ఆలోచనల అన్వేషణ: కొత్త పరిశోధనా ప్రశ్నలు లేదా పరికల్పనలను (Hypotheses) రూపొందించడంలో AI సహాయాన్ని గురించి చర్చించారు. అధ్యాపకులకు సవాళ్లు మరియు శిక్షణ ఆచార్య శ్రీనివాస్ అధ్యాపకులు ఎదుర్కొనే సవాళ్లను గురించి కూడా ప్రస్తావించారు. AI సాధనాలను సమర్థవంతంగా ఉపయోగించడానికి అవసరమైన నైపుణ్య అభివృద్ధి యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. అంతేకాకుండా, AI వినియోగంలో గోప్యత, డేటా భద్రత మరియు నైతిక అంశాలను ఎలా ఎదుర్కోవాలి అనేదానిపై మార్గనిర్దేశం చేశారు. ICT-ఎనేబుల్డ్ పెడగాగి ద్వారా అభ్యాసాన్ని మరింత డైనమిక్‌గా మార్చాలని సూచించారు.

వీసీ గారి అభిప్రాయం

విశ్వవిద్యాలయ ఉపకులపతి (వీసీ) ఆచార్య అల్లం శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో పాల్గొని, మొత్తం కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ, "ఈ శిక్షణా కార్యక్రమం అధ్యాపక సిబ్బందికి AI టెక్నాలజీలను సమర్థవంతంగా వినియోగించడంపై అవగాహన కల్పించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. అధునాతన సాంకేతికతలను విద్యా రంగంలో అనుసంధానించడం ద్వారానే ఉన్నత విద్యలో గుణాత్మకమైన మార్పు సాధ్యమవుతుంది" అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్ విజయ, డాక్టర్ ఎం.ఉస్సెనయ్య, డాక్టర్ జి విజయలక్ష్మి, ఆచార్య అందే ప్రసాద్, ఆచార్య సుజా ఎస్ నాయర్, ఆచార్య టి.వీరారెడ్డి, డాక్టర్ ఆర్.మధుమతి, డాక్టర్ వై విజయ, డాక్టర్ వెంకటరాయులు, డాక్టర్ చెంచురెడ్డి మరియు విద్యార్థిని విద్యార్థు పరిశోధన విద్యార్థు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవనాన్ని వేగంగా పూర్తి చేయాలి : కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 33వ డివిజన్ నేతాజీ నగర్ నందు 35 లక్షల రూపాయల వ్యయంతో జరుగుతున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ పనులను మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో కలసి పరిశీలించిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు 33వ డివిజన్ అభివృద్ధికి 3.5 కోట్ల రూపాయల నిధులు కేటాయించాము. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. 33వ డివిజన్‌లో అధికంగా పేద, సామాన్య ప్రజలు నివసించే ప్రాంతం, వారికి ఉపయోగపడే విధంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన్ నిర్మిస్తున్నాము, చిన్న ఫంక్షన్లకు, వారి అవసరాలకు ఈ భవన్ ఎంతో ఉపయోగపడుతుంది. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అభివృద్ధి, సంక్షేమం రెండూ రెండు కళ్ళలా భావించి పనిచేస్తున్నాము. కూటమి ప్రభుత్వం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సహాయ సహకారాలతో ఎన్నడూ లేని విధంగా రూరల్ శాసనసభ్యులు శ్రీధర్ రెడ్డి సారధ్యంలో అభివృద్ధి జరుగుతుంది. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ యువనేత, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ నెల్లూరు రూరల్ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తునందుకు నెల్లూరు రూరల్ ప్రజల పక్షాన నా ప్రత్యేక ధన్యవాదాలు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మన్నెం పెంచలనాయుడు, జలదంకి సుధాకర్, 33వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు కరణం హాజరత్ నాయుడు, టిడిపి నాయకులు మేఘనాథ్ సింగ్, తుమ్మల శ్రీనివాసులు నాయుడు, కటారి వెంకటరమణయ్య, అస్లాం, అశోక్, మెట్టు క్రాంతి, రమణయ్య నాయుడు, వెంకటరత్నం, శామ్యూల్ నాని, ఆనంద్, రాజేష్ చౌదరి, చిన్న, మౌలాలి, పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు పరిష్కారం చూపడమే లక్ష్యంగా ఆత్మకూరులోని పలు ప్రాంతాల్లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సుడిగాలి పర్యటన






**ఆత్మకూరు, (రాజధాని వార్తలు):** ఆత్మకూరు పట్టణంలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, స్థానిక నేతలతో కలిసి పర్యటిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలు, ప్రజల యోగక్షేమాలు తెలుసుకుంటున్న మంత్రి స్వయంగా తమ ఇంటి వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకుని, వెంటనే పరిష్కారానికి ఆదేశాలివ్వడం పట్ల, సంతోషం వ్యక్తం చేస్తున్న ప్రజలు దిత్వా తుఫాను వర్షాలకు దెబ్బతిన్న రహదారులు, డ్రైన్లను పరిశీలించిన మంత్రి ఆనం. స్థానిక వార్డుల్లో ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను ఆలకించి, పరిష్కారానికి చర్యలు తీసు కుంటామని భరోసా కల్పిస్తున్న మంత్రి ఆనం రామనారా యణరెడ్డి.



# వైసీపీకి షాక్ ట్రీట్మెంట్ ఇచ్చిన కోటంరెడ్డి సోదరులు

**- పెంచలయ్య మృతికి సంబంధించి ఆరోపణలు చేసి అభాసుపాలైన వైసిపి**

**- ఒకేరోజు ఇద్దరు కార్పొరేటర్లు గుడ్ బై, టచ్‌లో మరో కార్పొరేటర్**





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగర మేయర్‌పై టిడిపి ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానము ఈరోజు అధికారికంగా ఖరారు చేసి కార్పొరేషన్ ప్రత్యేక సమావేశానికి తేదీ ఖరారు అవుతున్న సందర్భంలో నెల్లూరు రూరల్ వైసీపీకి కోటంరెడ్డి సోదరులు షాక్ ట్రీట్మెంట్ ఇచ్చారు. నెల్లూరు రూరల్ 17వ డివిజన్ కార్పొరేటర్ పేనేటి సుధాకర్, 11 గంటలకు 38వ డివిజన్ కార్పొరేట్ దాసరి అమృత, ఆమె భర్త మాజీ కార్పొరేటర్ దాసరి రాజేష్ కోటంరెడ్డి సోదరుల సమక్షంలో టిడిపిలో చేరారు. ఒకపక్క మేయర్‌పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం మాకు సంబంధం లేని అంశమని మేయర్ మా పార్టీ కాదని అధికారికంగా ప్రకటనలు చేస్తున్నా.. మరో పక్క టిడిపి కార్పొరేటర్లను చీల్చాలని ఓ మాజీ మంత్రి రకరకాల ప్రయత్నాలు చేస్తూ.. పార్టీ అధిష్టానంను తప్పుదారి పట్టే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. అవిశ్వాస తీర్మాన విషయంలో తల బొప్పి కట్టడంతో ఆ వైసిపి నేతకు ఏమి చేయాలో అర్థం కావడం లేదు. మొత్తానికి కోటంరెడ్డి సోదరులు వైసిపికి గట్టిగానే ట్రీట్మెంట్ ఇచ్చారు.

# కూటమి ప్రభుత్వానికి నేతలు, కార్యకర్తలు కీలకం : మంత్రి నారాయణ

**- డివిజన్లలో పార్టీ బాధ్యతలు చేపట్టిన నేతలకు దిశా నిర్దేశం చేసిన మంత్రి - పార్టీ కోసం కష్టపడిన వారికి భవిష్యత్తు ఉంటుందని వెల్లడి - ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచన**





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే వారికి భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని 28 డివిజన్లకు సంబంధించి నూతనంగా బాధ్యతలు చేపట్టిన నేతలతో మెడికల్ కాలేజ్ లోని కాంపు కార్యాలయంలో మంగళవారం మంత్రి నారాయణ సమావేశం అయ్యారు.

పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పనిచేయాలని వారిచేత సామూహిక ప్రమాణం చేయించారు. డివిజన్లలో పార్టీ బలోపేతంపై వారికి దిశా నిర్దేశం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. 2024 ఎన్నికల్లో 72 వేల 489 ఓట్ల మెజారిటీతో నన్ను ఎమ్మెల్యేగా గెలిపిం చారన్నారు. 2014 చేసిన అభివృద్ధికి ప్రతిఫలాన్ని ఇచ్చారని, అభివృద్ధిని కాంక్షించే అత్యధిక మెజారిటీని ప్రజలు ఇచ్చార న్నారు.. సుమారు 3600 మంది కార్యకర్తలు ఎన్నికల్లో కష్టపడ్డా రని.. ప్రజల ఆకాంక్షలు తీరుస్తూ కార్యకర్తలకు అండగా ఉం టామని మంత్రి భరోసా కల్పించారు.. ఎన్నికల్లో చెప్పినదానికంటే ఎక్కువగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. కార్యకర్తల సంక్షేమానికి ఏడాదికి 10 కోట్ల రూపాయలు నా సొంత నిధులు ప్రకటించానని మరోసారి గుర్తు చేశారు.

మాట ప్రకారం ఆర్థిక సాయం కోరిన కార్యకర్తలకు 25 వేల రూపాయలు వంతున ఇస్తున్నానన్నారు.. ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, యువ నేత లోకేష్ ఆదేశానుసారం పార్టీ బలోపేతానికి ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రంలో డిప్యూటీ మేయర్లు రూప్ కుమార్ యాదవ్, తహసీన్, రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాసులు, బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, టీడీపీ నగర అధ్యక్షుడు మామి డాల మధు, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, మాజీ జెడ్పిటిసీ విజేతా రెడ్డి, కార్పొరేటర్లు, టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు సంబంధించి నివేదిక రూపొందించి సమర్పించాలి : జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

**అమలాపురం, (రాజధాని వార్తలు):** శంకరగుప్తం మేజర్ డ్రైయిన్‌కు సంబంధించి 2006 లో నిర్వహించిన ఆరుగురు సభ్యుల కమిటీ నివేదిక అనంతరం జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించి నివేదిక రూపొందించి సమర్పించాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ డ్రైనేజీ విభాగ ఇంజ నీర్లను ఆదేశించారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం డ్రైనేజీ, జలవనరుల శాఖ ఇంజనీర్లతో చింతలమోరీ నుండి వైనతేయ నది వరకు 23 కిలోమీటర్ల పొడవైన శంకరగుప్తం మేజర్ డ్రైయిన్‌పై ఆరుగురు సభ్యుల కమిటీ అధ్యయన నివేదికలపై ఇంజనీర్లతో సమీక్షించారు. మేజర్ డ్రైయిన్ పూడికతీతకు నోచుకోని కారణంగా సంభవిస్తున్న నష్టాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. డ్రైయిన్‌పై నిశితంగా జరిగిన అధ్యయన ప్రక్రియపై ఇంజనీర్ల ద్వారా కలెక్టర్ ఆరా తీశారు. డ్రైనేజీ దిగువ భాగం నుండి సముద్రపు ఆటుపోట్ల వల్ల ఏ మేరకు సముద్రపు నీటితో వరి పంటలు, కొబ్బరి తోటలు ముంపుకు గురై చనిపోవడానికి గల కారణాలను అన్వేషించేందుకు సర్వే బృందంతో ఈనెల 11వ తేదీన మరొకసారి సమావేశం నిర్వహించడం జరుగు తుందన్నారు. తదనుగుణంగా టైడల్ బ్యాంక్ పర్యావరణ కాలుష్యం, డ్రెడ్జింగ్ తదితర అంశాలపై మరింత స్పష్టత రానున్నదన్నారు. నరేగా అనుసంధానంతో అటవీ శాఖ టైడల్ బ్యాంక్‌పై మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టిందన్నారు. కుండలేశ్వరం నుండి బీచ్ వెంబడి ఓడరేవరకు టైడల్ బ్యాంకు రోడ్డు నిర్మాణానికి సాధ్య సాద్యాలపై అధ్యయనం చేయాలని సూచించారు. త్వరలో శంకర్ గుప్తం మేజర్ డ్రెయిన్ అభివృద్ధి అంశాల పట్ల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె పవన్ కళ్యాణ్ సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డ్రైనేజీ విభాగం కార్యనిర్వాకహక ఇంజనీర్ ఎం వి వి కిషోర్, జల వనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ గోపీనాథ్, ఈఈ వెంకటేశ్వరరావు, డీఈలు ఏఈలు పాల్గొన్నారు.

# పేద కుటుంబాలకు భరోసాగా సీఎం రిలీఫ్ ఫండ్

**- అత్యవసర వైద్యసేవలకు కోట్లాది రూపాయలు మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రి**

**- ఆత్మకూరులో ఇప్పటివరకు 565 మందికి రూ.5.72 కోట్లు మంజూరు : రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**





**ఆత్మకూరు, (రాజధాని వార్తలు):** పేదల ఆరోగ్య భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ భరోసాగా నిలుస్తుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం ఆత్మకూరు ఆర్అండ్బి అతిథిగృహంలో 28 కుటుంబాలకు రూ.35.21 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబసభ్యులకు మంత్రి ఆనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో మన రాష్ట్రంలో, ఇతర రాష్ట్రాల్లోని కార్పొరేటు ఆసుపత్రుల్లో వైద్యచికిత్సలు పొందిన కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఒక్కొక్క కుటుంబానికి లక్షలాదిరూపాయలు ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా మంజూరు చేస్తున్నారని చెప్పారు. ఒక్క ఆత్మకూరు నియోజక వర్గంలో తమ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు 565 మందికి రూ.5.72 కోట్లు మంజూరు చేసి ఆ కుటుంబాలకు అండగా నిలిచినట్లు చెప్పారు. పేదల సంక్షేమంతో పాటు ఆరోగ్య భద్రతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పునరుద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, మున్సిపల్ చైర్పర్సన్ వెంకటరమణమ్మ, కమిషనర్ గంగా ప్రసాద్, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు పట్టణ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు

**- మున్సిపాలిటీలోని అన్నివార్డుల్లో అభివృద్ధి పనులు - డ్రైన్లు, రోడ్లు ఏర్పాటుకు రూ.7.10 కోట్లు మంజూరు - డ్రైనేజీ, రహదారుల అభివృద్ధి నిరంతర ప్రక్రియ - సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు కృషి - రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

**- ఆత్మకూరు పట్టణంలో మంత్రి సుడిగాలి పర్యటన**





**ఆత్మకూరు, (రాజధాని వార్తలు):** ఆత్మకూరు మున్సిపాలిటీని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర దేవాదాయ శాఖ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని పలువార్డుల్లో మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఆర్అండ్బి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి పర్యటించారు. పలు కాలనీల్లో స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుని, పరిష్కరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రోడ్లు, డ్రైనేజీలను పరిశీలించారు. వార్డు కౌన్సిలర్లు, స్థానిక నేతల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు మున్సిపాలిటీలో జరగాల్సిన అభివృద్ధి చాలా వుందని, ప్రణాళికాబద్ధంగా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు చెప్పారు.

అన్ని వార్డుల్లో డ్రైనేజీ, రహదారుల వ్యవస్థ పటిష్టం కావాల్సి వుందన్నారు. విస్తరించిన ఆత్మకూరు శివారు ప్రాంతాల్లో కనీసం రోడ్లు, డ్రైన్లు కూడా లేవన్నారు. ఆర్థిక వనరు లను సమకూర్చుకుంటూ ఒక్కొక్క టిగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. డ్రైనేజీల నిర్మాణానికి రూ. 2 కోట్లు, సిమెంటు రోడ్ల నిర్మాణానికి రూ.5.10 కోట్లు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు మొదలుపెట్ట నున్నట్లు చెప్పారు. ఇది ఆరంభం మాత్రమేనని అన్ని వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల ఏర్పాటుకు నిరంతరం కృషిచేస్తామన్నారు. మున్సిపల్ కార్యాలయం నుండి సోమశిల రోడ్డు వరకు నాలుగు లైన్ల రహదారి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తున్న ట్లు చెప్పారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 7 రహదారుల ఏర్పాటుకు 27 కోట్లు మంజూరు చేశారని చెప్పారు. అలాగే వీర్లగుడిపాడుకు రహదారి సౌకర్యం కల్పించి సంగం జాతీయ రహదారితో అనుసంధానం చేసేలా బీరాపేరు వాగుపై 25 కోట్లు బ్రిడ్జి నిర్మాణం మంజూరైనట్లు చెప్పారు. త్వరలో ఈ పనులన్నీ కూడా ప్రారంభమవుతున్నాయని మంత్రి స్పష్టం చేశారు. ఆత్మ కూరు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నివేదికలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పురపాలకశాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆత్మకూరు ఆర్డీవో పావని, మున్సిపల్ చైర్పర్సన్ వెంకట రమణమ్మ, కమిషనర్ గంగా ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# పెంచలయ్యకు నివాళులర్పించిన కోటంరెడ్డి

**- ప్రత్యేక కార్యాచరణతో గంజాయిని రూపుమాపుతాం**

**- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో సిపిఎం నాయకులు పెంచలయ్య చిత్రపటానికి నివాళులు అర్పించిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, పెంచలయ్య కుటుంబానికి సిపిఎం పార్టీతో కలసి స్థానిక శాసనసభ్యుడిగా అండగా ఉంటా. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో గంజాయికి వ్యతిరేకంగా కలసివచ్చే అన్ని పార్టీలతో ప్రత్యేక కార్యచరణతో గంజాయిని రూపుమాపుతాం. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. పెంచలయ్య ఆత్మకి శాంతి కలగాలంటే గంజాయికి వ్యతిరేకంగా పార్టీలకు అతీతంగా పోరాటం చేద్దాం. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే కార్యాలయ ఇన్చార్జి దాట్ల చక్రవర్ధన్ రెడ్డి, నూకరాజు మదన్ కుమార్ రెడ్డి కార్పొరేటర్లు ఒరిస్సా శ్రీనివాసులు రెడ్డి, పిండి సురేష్, మూలే విజయభాస్కర్ రెడ్డి, పేనేటి సుధాకర్, వేమిరెడ్డి సురేందర్ రెడ్డి చెక్కా సాయి సునీల్, జలదంకి సుధాకర్, పెనాక శ్రీనివాసులు రెడ్డి, పముజుల ప్రదీప్ పెంచలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి : కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 24 మంది పేదలకు 16 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ద్వారా సహాయం అందుకున్న లబ్ధిదారులు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేని వారికి ముఖ్యమంత్రి సహాయనిధి సంజీవినిలా నిలుస్తోందన్నారు. ఆర్థిక పరిస్థితి బాగాలేక చికిత్స చేసుకున్న వారు ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం ఎవరు దరఖాస్తు చేసుకున్నా, వారికి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు నిధులు మంజూరు చేస్తున్నారు. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలియజేసారు.

# తెలుగుదేశం పార్టీలోకి దాసరి అమృత, రాజేష్





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ పరిధిలోని 38వ డివిజన్ కార్పొరేటర్ దాసరి అమృతతో పాటు ఆమె భర్త మాజీ కార్పొరేటర్ దాసరి రాజేష్లు తెలుగుదేశం పార్టీలో చేరారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో కష్టపడి పని చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి కార్పొరేటర్లు ఒరిస్సా శ్రీనివాసులు రెడ్డి, మూలెం విజయభాస్కర్ రెడ్డి, పాము్రు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు కార్పొరేటర్ల బాటలో మరో వైసీపీ కార్పొరేటర్?



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం టిడిపిలో చేరిన ఇద్దరు కార్పొరేటర్ల బాటలో మరో వైసీపీ కార్పొరేటర్ అడుగులు పడుతున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఆ వైసీపీ కీలక కార్పొరేటర్ కోటంరెడ్డి సోదరులతో మంతనాలు పూర్తి చేశారు. మరో రెండు మూడు రోజుల్లో ఆ వైసిపి కార్పొరేటర్ కూడా కోటంరెడ్డి సోదరుల సమక్షంలో టిడిపిలో చేరబోతున్నట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. ఇంతకీ ఎవరా ఆ నెల్లూరు రూరల్ వైసీపీ కార్పొరేటర్ అని అందరూ ఊహాగానాలు చేస్తున్నారు.

# తెలుగుదేశం పార్టీలో పేనేటి సుధాకర్ పునః చేరిక

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ పరిధిలోని 17వ డివిజన్ కార్పొరేటర్ పేనేటి సుధాకర్ తెలుగుదేశం పార్టీలో చేరారు. మంగళవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సుధాకర్కు టిడిపి కండువా వేసి ఆహ్వానించారు. ఇటీవల జరిగిన కొన్ని పరిణామాల నేపథ్యంలో పేనేటి సుధాకర్ రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. కోటంరెడ్డి సోదరులు అవకాశం కల్పిస్తే పార్టీలో చేరుతానని విన్నవించారు. ఈ మేరకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఆయన తెలుగు దేశం పార్టీలో పునః చేరిక సాఫీగా సాగింది. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ 17 డివిజన్ లో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. అభివృద్ధి తమ లక్ష్యమని, 17వ డివిజన్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు




చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పిండి సురేష్, టిడిపి 17వ డివిజన్ ఇంచార్జ్ ఊటుకూరు దత్తాత్రేయ తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 18న నెల్లూరు మేయర్ పొట్లూరి స్రవంతిపై అవిశ్వాస తీర్మానం

**- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగర కార్పొరేషన్ మేయర్ పొట్లూరి స్రవంతిపై ఇటీవల అవిశ్వాస తీర్మానానికి టీడీపీ కార్పొరేటర్లు జిల్లా కలెక్టర్కు వినతి సమర్పించిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించి అవిశ్వాస తీర్మానానికి ఈ నెల 18వ తేదీన కౌన్సిల్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీచేశారు.. మొత్తం 54 మంది కార్పొరేటర్లలో తెదేపాకి 42 మంది మద్దతు పలికారు. దీంతో కొత్త మేయర్ను ఎన్నుకోవాలని కార్పొరేటర్లు ఇటీవల అవిశ్వాస తీర్మానం నోటీసులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అవిశ్వాస తీర్మానం తేదీని ప్రకటించారు. నెల్లూరులోని 54 డివిజన్లలో వైకాపా కార్పొరేటర్లు గెలిచారు. వారిలో 40 మందికి పైగా కార్పొరేటర్లు తెదేపాలో చేరిన విషయం తెలిసిందే.

# సంపాదకీయం

## మోదీ సలహా విపక్షాలు పాటిస్తాయా

'ఇక్కడ శీతాకాలానిదే విజయం. అధికార సోపానాల మంచు సామ్రాజ్యాలకోసం పోటీపడాలంటే ఇక్కడ రక్తం చల్లపడాలి..' అని ఒక కవి రాసినట్లు బిహార్ ఎన్నికల తర్వాత ప్రారంభమైన పార్లమెంటు సమావేశాలు చాలా స్తబ్దంగా జరుగుతున్నాయి. ఇదే సమయంలో దేశ రాజధానిని, పొరుగు ప్రదేశాలను గజగజా వణికిస్తున్న చలి గాడ్పులు తీవ్రమవుతున్నాయి. మరోవైపు చలితో పోటీపడుతున్న వాయు కాలుష్యం మరింత దట్టమై ఊపిరితిత్తుల్లోకి దూసుకుపోయి శ్వాసించడాన్ని దుర్భరంగా మారుస్తోంది. కళ్ల ముందు పొగమంచు కమ్ముకుని ఉదయాలూ, సాయంత్రాలూ కారుమబ్బుల మధ్య ప్రయాణిస్తున్నట్టు అనిపించే వాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. ఊపిరి పీల్చడానికి కష్టపడుతూనే కళ్లు మండుతున్నా ఢిల్లీ వాసులు తమ ప్రయాణాలు సాగిస్తున్నారు. 'కాలుష్య నివారణకు మీరేం చేస్తున్నారో చెప్పండి..' అని సుప్రీంకోర్టు కేంద్రంపై మరోసారి మండిపడింది! చాలా మంది మనుషుల మాదిరే సుప్రీంకోర్టుకూ జ్ఞాపకశక్తి తక్కువేనేమో? గత ఏడాది సరిగ్గా ఇవే రోజుల్లో వాయు కాలుష్యం నివారణ విషయమై కేంద్రాన్ని సుప్రీంకోర్టు గట్టిగా నిలదీసింది. న్యాయమూర్తులు మారుతున్నారు కాని ప్రజలకు న్యాయం మాత్రం గగన కుసుమంగా మారింది సుమా! ఈ ఏడాది పార్లమెంట్ శీతాకాల సమావేశాలూ ప్రభుత్వ, ప్రతిపక్షాల తీరుతెన్నుల్లో మార్పేమీ లేదన్న విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. గత ఏడాది శీతాకాల సమావేశాల్లో ఉభయ సభల్లో ప్రశ్నోత్తరాల సమయం దాదాపు పూర్తిగా స్తంభించిపోయింది. మణిపూర్‌లో అల్లర్లు తదితర అంశాలపై చర్చకు అనుమతించ లేదంటూ అప్పటి రాజ్యసభ ఛైర్మన్ దన్‌ఖడ్‌ను తొలగించేందుకు ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని సైతం ప్రవేశపెట్టాయి. ప్రతిపక్షాల అవిశ్వాస తీర్మానాన్ని అధికార పక్షం తిరస్కరించింది. అయితే ఆ తర్వాతి రోజుల్లో అదే ఛైర్మన్‌పై ప్రభుత్వమే విశ్వాసాన్ని కోల్పోయి ఆయనను ఇంటికి పంపిస్తుందని కానీ, ఈ ఏడాది శీతాకాల సమావేశాలు కొత్త ఛైర్మన్ ఆధ్వర్యంలో జరుగుతాయని కాని నాడు ఎవరూ ఊహించలేదు. గత ఏడాది హరియాణా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘనవిజయం తర్వాత సమధికోత్సాహంతో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రతిపక్షాలను పూచికపుల్లల్లా పరిగణించింది. ఈ ఏడాది కూడా బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కనీవినీ ఎరుగని విజయం తర్వాత జరుగుతున్న ఈ శీతాకాల సమావేశాల్లో పాలకపక్షం సహజంగానే విజయోత్సాహంతో ఉన్నది. మరి మరింత బలహీనపడిన ప్రతిపక్షాలను బీజేపీ లెక్కచేస్తుందని మాత్రం ఎవరనుకుంటారు? ఎన్నికల్లో విజయాలు, చట్టసభల్లో సంఖ్యాబలం మాత్రమే ఒక పార్టీ జయాపజయాలకు కొలమానం కదా. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శీతాకాల సమావేశాల తొలిరోజే విపక్షాలపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. 'బిహార్ ఎన్నికలకు ముందు దేశంలో తమకు అనుకూల వాతావరణాన్ని సృష్టించుకునేందుకు ప్రతిపక్షాలు వర్షాకాల సమావేశాలను ఉపయోగించుకోవాలని అనుకున్నాయని, ఇప్పుడు ఓటమి తర్వాత తమ నిరాశా నిస్పృహలను వ్యక్తం చేసేందుకు శీతాకాల సమావేశాలను ఉపయోగించుకోవాలని అనుకుంటున్నాయని' ఆయన వ్యంగ్యంగా విమర్శించారు. ప్రతిపక్షాలు తమ వ్యూహాన్ని, వైఖరిని మార్చుకోవాలని, కావాలంటే తాను అవి తమ పనితీరు మెరుగుపరుచుకునేందుకు వాటికి సలహాలు ఇస్తానని కూడా ఆయన అన్నారు. డ్రామాలు, నినాదాలకు పార్లమెంటు వెలుపల అనేక వేదికలు ఉన్నాయని, పార్లమెంట్ను ఎట్టి పరిస్థితులలోను వాటికి వేదికగా చేసుకోకూడదని ఆయన హితవు చెప్పారు. నిజానికి ఆపరేషన్ సిందూర్ విషయంలో ఇంటా బయటా అనేక ఒత్తిళ్లను ఎదుర్కొన్న మోదీ సర్కార్‌ను గత వర్షాకాల సమావేశాల్లో ప్రతిపక్షాలు నిర్దాక్షిణ్యంగా నిలదీశాయి. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై కూడా అవి గందరగోళం సృష్టించాయి. ప్రతిరోజూ పార్లమెంట్ ఆవరణలోనూ, ఉభయ సభల్లోనూ ప్లకార్డుల ప్రదర్శన, నినాదాలు చేయడం ద్వారా మోదీ సర్కార్‌ను ఆత్మరక్షణలో పడవేసినట్లు ప్రతిపక్షాలు భావించాయి. కేవలం ఆపరేషన్ సిందూర్‌పై మాత్రమే రెండున్నర రోజులు చర్చించిన ఆ సమావేశాలు అంతకు మించి ఒక్క రోజు కూడా సాగకపోయినప్పటికీ ప్రభుత్వం ఉభయ సభల్లోనూ 15 ముఖ్యమైన బిల్లులను గందరగోళం మధ్యే ఆమోదించుకోగలిగింది. వర్షాకాల సమావేశాల తర్వాత జరిగిన బిహార్ ఎన్నికల్లో ప్రతిపక్షాలు విజయం సాధించలేకపోవడం ఆశ్చర్యకరమైన విషయమే. ఆపరేషన్ సిందూర్‌ను ఆకస్మికంగా నిలిపివేయడంపై విపక్షాల విమర్శలను బిహార్ ప్రజలు పట్టించుకోలేదా? పెద్ద ఎత్తున ఓటర్లను తొలగించేందుకు ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను చేపట్టారని తీవ్ర రభస చేసిన విపక్షాలను ఓటర్లు ఎందుకు విస్మరించారు? పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలు ప్రజలపై ప్రభావం చూపించడం లేదా? పార్లమెంట్ లోపలే కాదు, బయట కూడా 'సర్'పై విపక్షాలు నిరసన యాత్రలు, సభలు నిర్వహించాయి. అయినా ఎన్నికల ఫలితాలు మాత్రం వారు ఊహించని విధంగా వచ్చాయి. అయినప్పటికీ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన మొదటి రోజు నుంచే 'సర్'పై విపక్షాలు ఉభయ సభలను స్తంభింపచేయడం మొదలుపెట్టాయి. ఢిల్లీలో ఎర్రకోట వద్ద బాంబు పేలుళ్లపై చర్చ జరగాలని డిమాండ్ చేశాయి పార్లమెంట్ ఆవరణలో సోనియాగాంధీ, రాహుల్, ప్రియాంకతో సహా ప్రతిపక్ష నేతలు అందరూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. మోదీ సర్కార్ వీటన్నింటినీ మాత్రం లెక్కచేయకుండా మొదటి రోజునుంచే గందరగోళం మధ్య బిల్లులను ఆమోదింపచేసుకోవడం మొదలుపెట్టింది. చివరకు 'సర్'పై నిర్దిష్టంగా కాకపోయినా స్థూలంగా ఎన్నికల సంస్కరణలపై వచ్చే వారం చర్చకు ప్రభుత్వం అంగీకరించింది.

## ప్లాస్టిక్ ఏస్తెటిక్ సర్జరీలో విప్లవాత్మక మార్పులు - ఇప్పుడు జిల్లాల స్థాయిలోనే అందుబాటులో : డా.ఏ.వి.రెడ్డి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** 21వ శతాబ్దం ప్రారంభం నుండి ప్లాస్టిక్ సర్జరీ రంగంలో మహత్తరమైన పురోగతి చోటుచేసుకుంది. జన్యుపరమైన లోపాలు, శరీర అభివృద్ధిలో ఏర్పడే అసమానతలు, వయస్సు పెరుగుదలతో వచ్చే మార్పులను సరి చెయ్యడంలో ఆధునిక ప్లాస్టిక్ సర్జరీ కీలక పాత్ర పోషిస్తోంది. నేటి సమాజం ప్లాస్టిక్ సర్జరీని కేవలం "అందాల శస్త్రచికిత్స"గా భావించినా, ఇది రూపం, ఆకృతి, విశ్వాసాన్ని పునరుద్ధరించే వైద్యశాఖగా నిరూపించుకుంది. సిలికాన్, టైటానియం, పాలిథిలీన్ వంటి పదార్థాలతో తయారైన అల్లోప్లాస్టిక్ ఇంప్లాంట్లు ముఖ నిర్మాణం సరిచేయడంలో, మొహం – దవడ ఎముకలను సరిచేయడంలో, ముక్కు ఆకృతిలో మార్పులు చేయడంలో, అలాగే ఛాతీ ఆకృతిని మెరుగుపరచడంలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. కాన్సర్ కారణంగా మాస్టెక్టమీ చేసిన మహిళల్లో ఛాతీ పునర్నిర్మాణానికి కూడా బ్రెస్ట్ ఇంప్లాంట్లు కీలకంగా మారాయి. సాధారణ చికిత్సలైన ఫిల్లర్స్ మరియు బోటాక్స్ వంటి ప్రక్రియలు అవుట్‌పేషెంట్‌గా చేయవచ్చు. కానీ మరింత క్లిష్టమైన శస్త్రచికిత్సలకు డే-కేర్ లేదా స్వల్పకాలిక ఆసుపత్రి బస అవసరం అవుతుంది. రైనోప్లాస్టీ (ముక్కు సరిచేయడం), ఫేస్‌లిఫ్ట్, కనుబొమ్మలు, కనురెప్పల శస్త్రచికిత్స, దవడ/గడ్డం సరిచేయడం, లైపో లైపోసక్షన్‌బీ అబ్డోమినోప్లాస్టీ (టమ్మీ టక్) వంటి శస్త్రచికిత్సలు ఆకృతిని మెరుగుపరచడంలో, వయస్సు ప్రభావాన్ని తగ్గించడంలో అత్యంత ప్రభావవంతంగా ఉంటాయి. ఇవి ఎక్కువకాలం నిలిచే ఫలితాలు ఇస్తాయి, అయితే జీవనశైలి మరియు వయస్సు ఆధారంగా మార్పులు చోటుచేసుకోవచ్చు. పురుషుల్లో కనిపించే గైనెకోమాస్టియా (స్త్రీ తరహా ఛాతీ పెరుగుదల) సమస్యకు యువకులు, మానసిక ఒత్తిడి కారణంగా అధికంగా శస్త్రచికిత్సకు మొగ్గు చూపుతుంటారు. ముఖ్యంగా, ఈ శస్త్ర చికిత్సలన్నీ కనబడని మచ్చలతో (హిడెన్ స్కార్) చేయగలగడం వల్ల చాలా మంది రహస్యంగా ఈ చికిత్సలను పొందడానికి ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా, ఈ ఆధునిక ప్లాస్టిక్ & ఏస్తెటిక్ శస్త్రచికిత్సలు ఒకప్పుడు మెట్రో నగరాలకే పరిమితం అయితే ఇప్పుడు జిల్లా స్థాయి కేంద్రాల్లో కూడా అత్యున్నత నాణ్యతతో,తక్కువ ఖర్చుతో మరియు మెరుగైన సౌకర్యంతో అందుబాటులో ఉన్నాయి. దీంతో పట్టణ, ఉపనగర, గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్ద నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా అత్యుత్తమ వైద్యాన్ని పొందగలుగుతున్నారు.

## భీమేశ్వరుని కార్తీక మాస ఆదాయం రూ. 1.05 కోట్లు

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** పంచారామ క్షేత్రమైన సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వర ఆలయ హుండీల ఆదాయం రూ. 1,05,75,051 వచ్చినట్టు ఆలయ కార్యనిర్వాహణా ధికారి బళ్ళ నీలకంఠం, ధర్మకర్తల మండలి ఛైర్మన్ కంటే జగదీశ్ మోహన్‌లు చెప్పారు. సామర్లకోట భీమేశ్వర ఆలయంలో ఏడాది అక్టోబర్ 9వ తేదీ నుంచి డిసెంబర్ రెండవ తేదీ వరకు కార్తీక మాసం సందర్భంగా 53 రోజులకు సంబంధించి హుండీల ఆదాయం లెక్కింపు కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఆదాయ లెక్కింపు కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొని సేవల నందించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారి నీలకంఠం మాట్లాడుతూ స్వామివారి దర్శన టికెట్ల ద్వారా రూ. 36,29,398, స్వామివారి కానుకల ద్వారా రూ. 38,015లు, ప్రసాద అమ్మకాల ద్వారా రూ. 12,86,855, అర్జిత సేవల ద్వారా రూ. 3,20,000, స్వామి వారి ఫోటోల ద్వారా రూ. 11,540, ఆన్లైన్ విరాళాలుగా రూ. 7,94,876,



అన్నదాన విరాళాల ద్వారా రూ 22,29,398, హుండీల ద్వారా రూ. 22,37,942 వెరసి రూ. 1,05,75,051 లు ఆధాయం వచ్చినట్టు చెప్పారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు చీమల కొండ వీరభద్ర ప్రసాద్, తాతపూడి సత్య అరుణ్ వంశి, గొల్తి సత్యనారాయణ, అలోక్ చంద్రజైన్, కంచర్ల సుష్మా మోహిని, కొండపల్లి సత్యవాణి, మందపల్లి వెంకట భాను పద్మ, కొనిపాటి బుల్లెమ్మ, శ్రీ సత్య దుర్గా హరిహర సేవ సంఘం, ఆర్యవైశ్య సేవా సంఘం, శ్రీరామ సేవా సంఘం ప్రతినిధులు పాల్గొని సేవలనందించారు.

## జాతీయ కాలుష్య నియంత్రణపై అలయన్స్ క్లబ్ అవగాహన కార్యక్రమం



**కాకినాడ రూరల్, (రాజధాని వార్తలు):** జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవం సందర్భంగా అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ ఆధ్వర్యంలో కాకినాడ ఆర్టిసి కాంప్లెక్స్ సమీప రైతు బజార్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకం హానికర ప్రభావాలను వివరిస్తూ, క్లాత్ బ్యాగ్‌లను పంపిణీ చేసి ప్లాస్టిక్ రహిత జీవనశైలిని ప్రోత్సహించారు. క్లబ్ అధ్యక్షుడు అలై. యాళ్ల రత్నరావు, పీడీజీ అలై. కొవ్వూరి మునిరెడ్డి, ఎక్స్టెన్షన్ ఛైర్మన్ అలై. దిలీప్ కుమార్ సధానని, అలై. యాళ్ల పద్మ పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని నొక్కి చెప్పారు. రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ పి.కృష్ణ ప్లాస్టిక్ వినియోగంపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైస్ ప్రెసిడెంట్ యదవిల్లి మురళీధర్, అసిస్టెంట్ డి.నారాయణతో పాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లాలో టెక్స్టైల్స్ పార్క్ ఏర్పాటు వాస్తవమేనా?

### - లోక్ సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్న



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ టెక్స్టైల్ పార్కుల పథకం కింద నెల్లూరు జిల్లాలో టెక్స్టైల్ పార్కును ఏర్పాటు చేసిందనేది వాస్తవమేనా అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆరా తీశారు. మంగళవారం లోక్ సభలో ఈ మేరకు పలు ప్రశ్నలు వేశారు. ప్రాజెక్టు వ్యయం రూ. 103 కోట్లు కాగా.. పార్కులో 10 యూనిట్లను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలపై ఆయన ప్రశ్నించారు. ఇప్పటివరకు కేవలం రూ. 20 కోట్లు మాత్రమే గ్రాంట్‌గా విడుదల చేశారన్న విషయమై ఆయన వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నలకు కేంద్ర జౌళి శాఖ సహాయ మంత్రి పబిత్ర మార్గరెటా లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఇంటిగ్రేటెడ్ టెక్స్టైల్ పార్క్స్ పథకం కింద, ప్రభుత్వం మార్చి 24, 2015న ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో తారకేశ్వర టెక్స్టైల్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్‌ను ఆమోదించిందన్నారు. దీని ప్రాజెక్టు వ్యయం రూ. 103.44 కోట్లు కాగా.. పెట్టుబడి మరియు ఉపాధి లక్ష్యం వరుసగా రూ. 223 కోట్లు, 2,275 ఉద్యోగాలన్నారు. కేంద్ర ప్రభుత్వ గ్రాంట్ రూ. 40 కోట్లలో ఇప్పటివరకు రూ. 20 కోట్లు విడుదలయ్యాయని చెప్పారు. పార్క్ సాధించిన ప్రస్తుత పెట్టుబడి మరియు ఉపాధి లక్ష్యాలు వరుసగా రూ. 87.43 కోట్లు మరియు 480గా ఉందన్నారు. టెక్స్టైల్స్ పార్క్ తాజా సమీక్షను ప్రాజెక్ట్ అప్రూవల్ కమిటీ 21 నవంబర్ 2025న నిర్వహించిందని, పథకం మార్గదర్శకాల ప్రకారం కేంద్ర ప్రభుత్వ గ్రాంట్ వాటా విడుదల చేయబడిందన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయండి

### - ఏఐసీసీ అబ్జర్వర్ అఖిలేష్ శుక్లా



**అమలాపురం, (రాజధాని వార్తలు):** సంస్థాగతంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకురావాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అబ్జర్వర్ అఖిలేష్ శుక్లా అన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ అయితాబత్తుల సుభా షిణి అధ్యక్షతన అమలాపురం ప్రెస్ క్లబ్‌లో మంగళ వారం జరిగిన సమావేశానికి జిల్లా ఏఐసీసీ అబ్జర్వర్ అఖిలేష్ శుక్లా ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, బలోపేతం, చేపట్టబోయే కార్యాచరణ, పార్టీ నేతలు అనుసరించవలసిన విధి విధానాలపై అఖిలేష్ శుక్ల దిశా నిర్దేశం చేశారు. పార్టీ అభివృద్ధికి నియోజకవర్గంలో చేపట్టవలసిన కార్యాచరణపై నాయకులకు, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఎస్సీ ఎస్టీ కో ఆర్డినేటర్ జంగా గౌతమం, పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరి శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ కిసాన్ సెల్ అధ్యక్షులు కామ ప్రభాకర్‌రావు, పిసిసి ఇన్చార్జిలు మల్లిపూడి రాంబాబు, అరిగెల అరుణ కుమారి, పట్టణ అధ్యక్షులు వంటేద్దు బాబి, ఏఐసిసి కో ఆప్షన్ సభ్యులు చీకట్లో అబ్బాయి, యార్లగడ్డ రవీంద్ర, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముషిని రామకృష్ణారావు, కుడిపూడి శ్రీనివాస్, గెడ్డం సురేష్ బాబు, నిమ్మకాయల ప్రసాద్, జోగి అర్జునరావు, దేవరపల్లి రాజేంద్ర బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శులు వస్కా బాబు, సుగ్గు ప్రసాద్, పిసిసి సభ్యులు మాచవరపు శివన్నారాయణ మెహబూబా షకీలా, ముల్లేటి వెంకటేశ్వరరావు, రాయుడు రమణ, భవాని, సత్తి బాపుజి, ఏలేశ్వరపు రాధాకృష్ణ, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి పర్యటనలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు చేపట్టండి



**అమలాపురం, (రాజధాని వార్తలు):** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే పవన్ కళ్యాణ్ గత నెల 26వ తేదీ రాజోలు నియోజక వర్గం పర్యటన సందర్భంగా పలువురు నుండి అందిన విజ్ఞాపనలపై పరిష్కార దిశగాచేపట్టిన చర్యల సమగ్ర నివేదికలను ఈ నెల 8వ తేదీ నాటికి సమర్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో మంగళవారం వివిధ శాఖల అధికారులతో ఆమె సమావేశం నిర్వహించి ఉప ముఖ్య మంత్రి హామీలపై తీసుకుంటున్న చర్యలపై శాఖలవారీగా సమీక్షించారు. నిబంధనలకు అనుగుణంగా హామీలన్నింటినీ పరిష్కరించే దిశగా అధికారులు ఉన్నత స్థాయి అధికారులతో సంప్రదించి కృషి చేయాలని సూచించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన సందర్భంగా సుమారు 46 విజ్ఞాపనలు అందాయని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు జెసి తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ రెవిన్యూ అధికారి కే మాధవి, ఎల్ డి ఎం కేశవ వర్మ, ఆర్డబ్ల్యూఎస్ ఎస్సీ ఏవీఎస్ రాజన్, పంచాయతీరాజ్ ఎస్సీ పులి రామకృష్ణారెడ్డి, డిపిఓ శాంత లక్ష్మి, ఏపీ ఈపీడీసీఎల్ పర్యవేక్షక ఇంజనీర్ బి రాజేశ్వరి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## వాహనదారులు ధృవపత్రాలు కలిగి ఉండాలి : వన్ టౌన్ సిఐ శేఖర్ బాబు



**గూడూరు, (రాజధాని వార్తలు):** వాహనదారులు నిర్ణీత ధ్రువ పత్రాలు కలిగి రోడ్డు నిబంధనలు పాటించాలని గూడూరు ఒకటో పట్టణ సీఐ శేఖర్‌బాబు సూచించారు. మంగళవారం గూడూరు పట్టణంలోని సంగం థియేటర్ కూడలి వద్ద చలానాలు విధిస్తున్న టౌన్ సిఐ శేఖర్‌బాబు మాట్లాడుతూ పట్టణంలోని ట్రాఫిక్ అంతరాయం కలగకుండా టు వీలర్ త్రీ వీలర్లకు కౌన్సిలింగ్ ఇస్తూ రోడ్డుపై వాహనాలను నిలపరాదని మద్యం సేవించి టు వీలర్ నడపరాదని త్రిబుల్ రైడ్ చేయకూడదని మైనర్‌లకు టూ వీలర్ ఇవ్వకూడదని, ఒకవేళ మైనర్‌లు వాహనాలు నడుపుతుంటే వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తాము అని తెలిపారు. వాహన్ తనిఖీలలో సిఐ వెంట ఏఎస్ఐ బాబురావు కానిస్టేబుల్స్ ఉన్నారు.

# వైట్ ఫ్రాక్‌లో ఏంజెల్‌లా మనసు దోచుకుంటున్న అమైరా!



అమైరా దస్తూర్..ఈ హీరోయిన్‌కి సౌత్ ఇండస్ట్రీలో ఎక్కువగా గుర్తింపు లేకపోయినప్పటికీ బాలీవుడ్‌లో మాత్రం మంచి పాపులారిటీ సంపాదించుకుంది. అంతేకాదు సోషల్ మీడియాలో ఎప్పుడు ఏదో ఒక పోస్ట్ పెట్టి సోషల్ మీడియా సెలబ్రిటీగా మారిపోయింది. అయితే అలాంటి అమైరా దస్తూర్ తాజాగా షేర్ చేసిన ఫోటోలు కుర్రకారుకి మత్తెక్కి పోతోంది. తాజాగా అమైరా దస్తూర్ వైట్ కలర్ డ్రెస్‌లో ఉన్న కొన్ని ఫోటోలను తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసింది. ఈ వైట్ కలర్ డ్రెస్‌లో అమైరా దస్తూర్ అందాలకు చాలామంది ఫిదా అవుతున్నారు.

తెలుపు రంగు డ్రెస్‌లో పాలమీగడలాంటి అందంతో అమైరా దస్తూర్ అదుర్స్ అంటూ చాలామంది నెటిజన్స్ ఈ ఫోటోలకి కామెంట్లు పెడుతున్నారు. అంతేకాదు చాలామంది అమైరా దస్తూర్ షేర్ చేసిన ఫోటోలకు లవ్ ఎమోజీలను షేర్ చేస్తూ తెలుపు రంగు డ్రెస్సులో చంద మామలా మెరిసిపోతున్నావ్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. మరి కొంతమంది వైట్ ఫ్రాక్‌లో ఏంజెల్‌లా ఉంది అంటూ కామెంట్లు చేస్తున్నారు. అమైరా దస్తూర్ ఇన్స్టాగ్రామ్ ఖాతాలో ఫోటోలు షేర్ చేయడమే కాకుండా ఆ ఫోటోలకు "స్త్రీతత్వం వికసించడం" అనే క్యాప్షన్ కూడా ఇచ్చింది. ప్రస్తుతం అమైరా దస్తూర్ ఫోటోలు సోషల్ మీడియాని షేక్ చేస్తున్నాయి. అమైరా దస్తూర్ సినిమాలు, పర్సనల్ లైఫ్ విషయానికి వస్తే.. మోడ లింగ్ ద్వారా సినిమాల్లోకి వచ్చిన అమైరా దస్తూర్ బాలీవుడ్లో 2013 లో వచ్చిన 'ఇసాక్' అనే సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత తమిళంలో వచ్చిన అనేగన్ అనే సినిమాతో తమిళ ప్రేక్షకులకు కూడా దగ్గరైపోయింది. ఈ సినిమా తెలుగులో అనేకుడు అనే పేరుతో విడుదలైంది. అలా మిస్టర్.ఎక్స్, కుంగ్ ఫు యోగ, కాలకండి, రాజ్మా చావల్, జడ్జిమెంటల్ హై క్యా, మేడ్ ఇన్ చైనా, ప్రస్థానం, కోయీ జానే నా వంటి హిందీ సినిమాల ద్వారా బాలీవుడ్‌లో ఫేమస్ అయింది. అలాగే తెలుగులో మనసుకు నచ్చింది, రాజుగాడు వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు కూడా దగ్గరయ్యింది. చివరిగా అమైరా దస్తూర్ తమిళంలో బఘీర అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కేవలం సినిమాలు మాత్రమే కాకుండా, ది ట్రిప్ -2, తాండవ్, డోంగ్రి టు దుబాయ్ వంటి వెబ్ సిరీస్‌లలో కూడా నటించింది. అలా సినిమాలు, వెబ్ సిరీస్‌లు చేస్తూనే మరోపక్క సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి ఇంటర్ నెట్‌లో కూడా యాక్టివ్‌గా ఉంటుంది.

# ట్రోలర్స్‌కి రష్మిక కౌంటర్.. ఇప్పుడైనా?



రష్మిక మందన్న.. కన్నడ ముద్దుగుమ్మ అయినప్పటికీ టాలీవుడ్‌లో సత్తా చాటి నేడు పాన్ ఇండియా హీరోయిన్గా చలామణి అవుతోంది. అది తక్కువ సమయంలోనే నాలుగు వేల కోట్లకు పైగా కలెక్షన్స్ బాక్స్ ఆఫీస్ వద్ద రాబట్టి.. స్టార్ హీరోలను సైతం ఆశ్చర్యపరిచింది. ముఖ్యంగా ఏ ఒక్క హీరోకి సాధ్యం కానీ అతి కష్టమైన రికార్డులను బ్రేక్ చేసి అందరి చేత ప్రశంసలు అందుకుంది రష్మిక.. తన నటనతోనే కాదు అందంతో ఆకట్టుకుంటూ నేషనల్ క్రష్‌గా పేరు సొంతం చేసుకుంది. ఇకపోతే ఒకవైపు సినిమాలు మరొకవైపు సోషల్ మీడియాలో బిజీబిజీగా గడిపేస్తున్న ఈమె.. తన ఫోటోలను మార్ఫింగ్ చేయడంపై ఎప్పటికప్పుడు ఆగ్రహం వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు మరొకసారి ఏఐ దుర్వి నియోగంపై ఒక సుదీర్ఘ నోటు పంచుకుంది. ఎక్స్ వేదికగా రష్మిక షేర్ చేసిన ఈ పోస్ట్ వైరల్ అవ్వడమే కాకుండా ఏఐని దుర్వినియోగం చేస్తూ తన ఫోటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో వదిలిన వారికి గట్టిగానే కౌంటర్ ఇచ్చింది. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం.. అధునాతన టెక్నాలజీ రోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో ఈ టెక్నాలజీ మనిషికి ఉపయోగపడాలి కాని దుర్వినియోగం కాకూడదు. అయితే కొంతమంది ఈ ఏఐ రంగంలో అద్భుతాలు సృష్టి స్తుంటే మరికొంతమంది దీనిని తప్పు దోవలో ఉపయోగిస్తూ అటు సెలబ్రిటీలకు ఇటు సామాన్యులకు తీరని నష్టాన్ని మిగు లుస్తున్నారు. ఇప్పటికే ఈ విషయంపై ఎంతోమంది సోషల్ మీడియా వేదికగా స్పందించడమే కాకుండా సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించడం లేదా కోర్టును ఆశ్రయించడం లాంటివి చేశారు. అయితే ఇప్పుడు తాజాగా దీనిపై రష్మిక స్పందించింది. రష్మిక తన ఎక్స్ ఖాతా ద్వారా.."మహిళలను లక్ష్యంగా చేసుకొని ఏఐని ఉపయోగిస్తూ టెక్నాలజీని దుర్వి యోగం చేస్తుండడం కొంతమంది వ్యక్తులలో నైతిక క్షీణతను సూచిస్తోంది. నిజానికి ఇంటర్నెట్ ప్రతిబింబం లాంటిది కాదని గుర్తు పెట్టుకోవాలి. ఏదైనా వక్రీకరించగలిగే కాన్వాస్ ఇది. గౌరవప్రదమైన మెరుగైన సమాజం కోసం మాత్రమే ఏఐను వినియోగిద్దాం. నిర్లక్ష్యాన్ని వదిలిపెట్టి బాధ్యతగా వ్యవహరి ద్దాము. ఇక నిజాన్ని తయారు చేయగలిగినప్పుడే విచక్షణే మనకు గొప్ప రక్షణగా మారుతుంది" అంటూ సాంకేతికతను దుర్వినియోగం చేస్తూ అసభ్యకరంగా ప్రవర్తించే వారిని ఉ ద్దేశిస్తూ రష్మిక ఈ పోస్ట్ పెట్టింది. ముఖ్యంగా ఇటువంటి వ్యక్తులపై ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా ఏఐను తప్పుదోవ పట్టిస్తూ వ్యక్తులకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిని.. మనుషుల్లాగా ప్రవర్తించని వారిని కఠినంగా శిక్షించాలి అంటూ డిమాండ్ చేసింది రష్మిక. ప్రస్తుతం రష్మిక షేర్ చేసిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# పూజాహెగ్డే నెక్ట్స్ ప్లాన్స్ ఏంటి..?



బుట్ట బొమ్మ పూజా హెగ్డే సౌత్ కెరీర్ అంతంత మాత్రంగానే ఉంది. తమిళ్‌లో కాస్త పర్వాలేదు కానీ తెలుగులో మాత్రం అమ్మడికి ఛాన్స్‌లు లేక కాస్త ఇబ్బంది పడుతుంది. ప్రభాస్‌తో రాధే శ్యాం చేసిన ఈ అమ్మడు నెక్స్ట్ మహేష్ గుంటూరు కారంలో ఛాన్స్ వచ్చినట్టే వచ్చి చేజార్చుకుంది. ఆ తర్వాత పూజా హెగ్డేకి తెలుగులో ఒక్క మూవీ కూడా పడలేదు. నాగ చైతన్య, నాని సినిమాల్లో ఛాన్స్ అంటూ వార్తలు రావడమే కానీ అందులో ఏ ఒక్కటి నిజం కాలేదు. ఐతే తమిళ్‌లో ఆల్రెడీ జన నాయగన్‌లో నటిస్తున్న పూజా హెగ్దే నెక్స్ట్ కాంచనా 4లో కూడా ఉందని తెలుస్తుంది. ఇదే కాకుండా మరో సినిమా డిస్కషన్‌లో ఉందట. హిందీలో కూడా ఒక ప్రాజెక్ట్ చేస్తుంది పూజా బేబ్. ఎటొచ్చి అమ్మడికి తెలుగులోనే సరైన ఛాన్స్‌లు లేకుండా అవుతున్నాయి. పూజా హెగ్దే దుల్కర్ సల్మాన్ కాంబి నేషన్‌లో ఒక సినిమా వస్తుంది. ఆ సినిమాతో అమ్మడి కొద్దిపాటి గ్యాప్ తర్వాత తెలుగు ఎంట్రీ ఇస్తుంది. బుట్ట బొమ్మని తెలుగు మేకర్స్ ఎందుకు పట్టించుకోవట్లేదు అన్నది తెలియదు కానీ ఆమె ఉంటే సినిమాలో గ్లామర్ షోకి డౌట్ పడాల్సిన అవసరం లేదు. ఇక పూజా బేబీ ఫ్యాన్స్‌కి కావాల్సినంత హాట్ స్టఫ్ ఇస్తుంది. కెరీర్‌లో ఇప్పటివరకు గ్లామర్ పరంగా తన మార్క్ చూపిస్తూ వచ్చిన పూజా హెగ్దే ఇక మీదట గ్లామర్ ఒక్కటే కాదు తన యాక్టింగ్ టాలెంట్ కూడా చూపించాలని ఫిక్స్ అయ్యింది. అందుకే అమ్మడు ఈమధ్య సినిమాలను కూడా ఆచి తూచి సెలెక్ట్ చేస్తుంది. దుల్కర్ సల్మాన్‌తో సినిమా అంటే మినిమం గ్యారెంటీ ఉన్నట్టే లెక్క. తెలుగు, తమిళ్ భాషల్లో ఈ సినిమా రిలీజ్ ఛాన్స్ ఉందని తెలుస్తుంది. సో అటు కోలీవుడ్‌లో పూజా మేనియా కొనసాగించేందుకు కూడా ఈ సినిమా సపోర్ట్ చేస్తుంది. ఇదే కాదు టాలీవుడ్ స్టార్ సినిమాల్లో కూడా పూజా నటించాలని చూస్తుంది.

# స్పిరిట్ హీరోయిన్ ఎనర్జీ బూస్టర్ ఇదే






బాలీవుడ్‌లోనే కాకుండా ప్రస్తుతం అన్ని సినిమా ఇండ స్ట్రీలో కూడా తృప్తి డిమ్రి గురించి ప్రముఖంగా వినిపిస్తోంది. రణబీర్ కపూర్ హీరోగా నటించిన యానిమల్ సినిమాలు ఈమె పోషించిన పాత్ర చిన్నదే అయినప్పటికీ చాలా పెద్ద ఇంపాక్ట్ క్రియేట్ చేసింది అనే విషయం అందరికీ తెలిసిందే. యానిమల్ సినిమా తర్వాత తృప్తి డిమ్రి ఏకంగా 10 సినిమా లను చేసింది. అందులో ఎక్కువ శాతం గ్లామర్ రోల్స్ ఉన్న విషయం తెలిసిందే. అయినప్పటికీ ఆమె క్రేజీ ఎప్పటికప్పుడు పెరుగుతూ వచ్చింది. ప్రస్తుతం ఈమె ప్రభాస్ హీరోగా సందీప్ రెడ్డి గంగా దర్శకత్వంలో రూపొందుతున్న స్పిరిట్ సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే స్పిరిట్ సినిమా షూటింగ్ కార్యక్రమాలు లాంచనంగా జరిగాయి. మెగాస్టార్ చిరంజీవి ముఖ్యఅతిథిగా హాజరై సినిమాను ప్రారంభించారు. గత సంవత్సర కాలంగా ప్రభాస్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా ప్రారంభం కావడంతో తృప్తి డిమ్రి కూడా సంతోషం వ్యక్తం చేసింది. వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉండే తృప్తి డిమ్రి మరోవైపు సోషల్ మీడియా ద్వారా రెగ్యులర్గా అభిమానులతో టచ్‌లో ఉంటుంది. ఎప్పటి కప్పుడు తన అందమైన ఫోటోలను షేర్ చేయడం మాత్రమే కాకుండా తన రొటీన్ లైఫ్ ఫోటోలను వీడియోలను అభిమా నులతో పంచుకోవడం మనం చూస్తూ ఉంటాం. తాజాగా తన ఎనర్జీ బూస్టర్ అంటూ ఒక చిన్న వీడియోని షేర్ చేసింది. మనలో చాలా మందికి అలసటగా ఉన్నప్పుడు టీ తాగడం అలవాటుగా ఉంటుంది. టీ తాగితే చాలా వరకు రిప్రెషన్ అయినట్లుగా అనిపిస్తుంది. మనలో చాలా మంది టీ తాగడం ద్వారా తిరిగి ఎనర్జీ పొందినట్లు ఫీల్ పొందుతారు. హీరోయిన్ తృప్తి కూడా తన ఎనర్జీ బూస్టర్ చాయ్ బిస్కెట్ అంటూ ఈ వీడియో ద్వారా చెప్పకనే చెప్పింది. చాయ్ బిస్కెట్ ఎంతో ఇష్టంగా తింటాను అంటూ తృప్తి తన సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఇన్స్టాగ్రామ్ ద్వారా వీడియోను షేర్ చేసి అభిమానులతో పంచుకుంది. షూటింగ్ గ్యాప్‌లో తృప్తి ఇలా చాయ్ బిస్కెట్ తింటూ తిరిగి ఎనర్జీని సొంతం చేసుకుని షూటింగ్లో పాల్గొం టున్నట్లుగా ఈ వీడియోని చూస్తే అర్థమవుతుంది. చాలామంది స్టార్స్ కి కూడా కాఫీ లేదా టీ ఎనర్జీ బూస్టర్ గా పనిచేస్తుందని అంటారు. 2017లో హిందీ చిత్రం పోస్టర్ బాయ్స్‌తో బాలీ వుడ్‌లో అడుగుపెట్టిన తృప్తి ఆశించిన స్థాయిలో గుర్తింపుని సొంతం చేసుకోలేక పోయింది. ఆ వెంటనే లైలా మజ్ను సినిమాతో 2018లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలో ప్రధాన పాత్రలో నటించింది. ఆ సినిమా కూడా పెద్దగా గుర్తింపుని తెచ్చి పెట్టలేదు.

ఒకవైపు సినిమాల్లో నటిస్తూ మరోవైపు వెబ్ సిరీస్లో నటించడం ద్వారా ఇండస్ట్రీలో కొనసా గాలని ఈమె భావించింది. ఆ సమయంలో వచ్చిన యాని మల్ సినిమా అవకాశం ఈమె కెరియర్ మలుపు తిప్పింది. బాలీవుడ్ స్టార్ హీరో రణబీర్ కపూర్‌కి జోడిగా నటించడంతో ఒకసారిగా అందరి దృష్టిని ఆకర్షించింది. పైగా సినిమాలో ఎక్కువగా రొమాంటిక్ సీన్స్ ఉన్న కారణంగా యూత్ దృష్టిని ఆకర్షించడంలో ఈ అమ్మడు సక్సెస్ అయింది. అందువల్లే బాలీవుడ్ నుంచి ఈమెకి వరసగా ఆఫర్లు వస్తున్నాయి. ప్రస్తు తం సౌత్ ఇండస్ట్రీ నుంచి కూడా ఈమెకి సినిమా అవకాశాలు వస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. స్పిరిట్ సినిమా తర్వాత టాలీవుడ్‌లో ఈమె మరిన్ని సినిమాలు చేస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి. స్పిరిట్ సినిమా కోసం ఈమె భారీ పారితోషి కం అందుకుంటున్నట్లు సమాచారం అందుతుంది.

# నామినేషన్‌లోనే మోసం చేసేవారు నిజాయితీగా ప్రజా సేవ చేస్తారా...?

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ - నిస్వార్ధ ప్రజా సేవకులను అభ్యర్థులుగా నిలబెట్టాం - బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రావులపల్లి రాంప్రసాద్ - భద్రాద్రి ప్రజల ఆశీర్వాదంతో నిస్వార్థ ప్రజాపాలనందిస్తా - కూటమి సర్పంచ్ అభ్యర్ధి మానే రామకృష్ణ - భద్రాద్రి సంక్షేమం కోసమే సిపిఎం బిఆర్ఎస్ జిడిపి కూటమి - గోడ్వాన దండకారణ్య పార్టీ కన్వీనర్ గుండి శరత్ - సిపిఎం బిఆర్ఎస్ జి డి పి కూటమి ఉమ్మడి సమావేశం**

**భద్రాచలం, (రాజధాని వార్తలు):** భద్రాచలం ఎన్నికలలో పోటీ చేసేందుకు సమర్పించే నామినేషన్ ప్రక్రియలోనే తప్పుడు సమాచారం ఇస్తూ మోసపూరితంగా పోటీలో నిలవాలని చూసే అభ్యర్థులు నిజాయితీగా ప్రజా సేవ చేస్తారంటే నమ్మేందుకు భద్రాచలం పట్టణ ప్రజలు అంత అమాయకులు కారని నిజాయితీగా నిలబడే అభ్యర్థులని గెలిపించి చూపిస్తారని సిపిఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని అన్నమయ్య హెూటల్ వద్ద సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి టిఆర్ఎస్ కన్వీనర్ సునీల్ అధ్యక్షతన జరిగిన సిపిఎం బిఆర్ఎస్ జిడిపి కూటమి ఉమ్మడి సమావేశంలో బండారు రవికుమార్ మాట్లాడారు. ప్రజా పోరాటాల కేంద్రమైన భద్రాచలంలో ఎన్నికల కోసం మతోన్మాద శక్తులతో జతకట్టే రాజకీయ పార్టీలు వారి భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని పునరా ఆలోచన చేసుకోవాలని బండారు రవికుమార్ కోరారు. పదవుల కోసం అపవిత్ర పొత్తులు పెట్టుకొని ప్రజలను మోసం చేయాలని చూస్తే ఈ ప్రాంత ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ప్రజా పోరాటాలకు సంస్కృతి సంప్రదాయాలకు కేంద్రమైన భద్రాచలంలో మతోన్మాద శక్తులకు చోటు లేదని బండారు రవికుమార్ అన్నారు.రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల కాలంలో ఖనిజ సంపదను దోచుకోవడం తప్ప ఈ ప్రాంత ప్రజలకు చేసింది ఏమీ లేదని రవికుమార్ ఆరోపించారు. ప్రశ్నించే వారిని పంచాయతీ పాలకవర్గంలోకి పంపిస్తే భద్రాచల



సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తారని ఆయన అన్నారు.

**నిస్వార్థ ప్రజా సేవకులను అభ్యర్థులుగా నిలబెట్టాం... బిఆర్ఎస్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్**

ఈనెల 11వ తారీఖున జరిగే భద్రాచలం గ్రామపంచాయతీ ఎన్నికలలో నిస్వార్థంగా ప్రజాసేవ చేసే అభ్యర్థులని బిఆర్ఎస్ సిపిఎం జిడిపి కూటమి పోటీలో నిలిపిందని ప్రజలు ఆశీర్వదిస్తే భద్రాచలం గ్రామపంచాయతీని అన్ని రూపాలలో అభివృద్ధి చేసి చూపిస్తామని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. నామినేషన్ ప్రక్రియలో తప్పుడు సమాచారంతో పోటీ చేసే అర్హత కోల్పోయిన అభ్యర్థులు వాటిని బయటపెట్టిన బిఆర్ఎస్ సిపిఎం జిడిపి నాయకులపై అవాకులు చావాకులు పేలటం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో భద్రాచలానికి ఒరిగిందేమీ లేదని ఎక్కడ చూసినా దందాలు చందాలు తప్ప ఆ పార్టీ భద్రాచలం ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమీ లేదని రావులపల్లి రాంప్రసాద్ స్పష్టం చేశారు. 11 వ తారీకు తర్వాత భద్రాచలం గ్రామపంచాయతీ లో కూటమి పాలకవర్గాన్ని ఏర్పాటు చేస్తుందని ఐదేళ్లపాటు అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామని రామ్ ప్రసాద్ హామీ ఇచ్చారు. పట్టణంలోని కూటమి బలపరుస్తున్న 20 వార్డులలో అభ్యర్థులను అదేవిధంగా సర్పంచ్‌గా మానే రామకృష్ణను గెలిపించి భద్రాద్రి అభివృద్ధికి నాంది పలకాలని కోరారు.

**ప్రజలు ఆశీర్వదిస్తే నిస్వార్థ ప్రజా పాలన అందిస్తా... సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ**

10 సంవత్సరాల తర్వాత భద్రాచలం గ్రామ పంచాయతీకి జరిగే ఎన్నికలలో ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఆశీర్వదిస్తే ఐదేళ్లపాటు నిస్వార్థ ప్రజా సేవ చేస్తూ అభివృద్ధి చేస్తానని సిపిఎం బిఆర్ఎస్ జిడిపి పార్టీల కూటమి సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ అన్నారు. ప్రజాసేవ కోసమే ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదిలేసి రాజకీయాల్లోకి వచ్చానని పదవి ఉన్నా లేకున్నా నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ఈ ప్రాంత ప్రజలకు శక్తి వంచన లేకుండా సేవలు అందించానని ఆయన అన్నారు. పోటీ చేసే అభ్యర్థుల చరిత్రలు ఏమిటో ఒకసారి అధ్యయనం చేసి ఓటు వేయాలని ప్రజల్ని కోరారు. భద్రాచలం పట్టణాన్ని ముంపు నుండి కాపాడుకునేందుకు కరకట్ట పునర్నిమానం కోసం కృషి చేస్తానని పట్టణంలోని ప్రతి నివాస ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు గ్రామపంచాయతీ నిధులను పారిదర్శకంగా వినియోగిస్తానని హామీ ఇచ్చారు. ఈనెల 11వ తారీఖున జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ సిపిఎం జిడిపి కూటమి అభ్యర్థులను గెలిపించి సుందర భద్రాద్రిగా తీర్చిదిద్దే అవకాశాన్ని కల్పించాలని మాని రామకృష్ణ ప్రజలను కోరారు.

**భద్రాద్రి సంక్షేమం కోసమే కూటమి ఏర్పాటు....**

అవినీతి కాంగ్రెస్ పాలన నుండి భద్రాచలానికి విముక్తి కలిగించేందుకే బీఆర్ఎస్ సిపిఎం జిడిపి పార్టీలు కూటమిగా ఏర్పడి గ్రామ పంచాయతీ ఎన్నికలలో పోటీ చేస్తున్నాయని జిడిపి పార్టీ కన్వీనర్ గుండి శరత్ బాబు అన్నారు. గడిచిన రెండేళ్లలో భద్రాచలం పట్టణంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని అన్నారు. సామాన్యులు ఇల్లు నిర్మించుకుందామంటే కనీసం ఇసుక కూడా దొరకకుండా చేస్తున్నారని శరత్ బాబు ఆరోపించారు. కూటమి బలపరిచిన అభ్యర్థులతోనే భద్రాచల సమగ్ర అభివృద్ధి సాధ్యమని శరత్ బాబు స్పష్టం చేశారు. ఏ ఒక్క అవినీతి మరకలేని నిజాయితీ గల అభ్యర్థులని ప్రజల ముందు నిలబెట్టామని వారిని ఆశీర్వదించి గెలిపించాల్సిన బాధ్యత ఈ ప్రాంత ప్రజలపైనే ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు సున్నం గంగ బిఆర్ఎస్ నాయకులు కోటగిరి ప్రమోద్ కుమార్ తుమ్మలపల్లి ధనేశ్వరరావు రేపాక పూర్ణచంద్రరావు ఉడత రమేష్ సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రం శెట్టి వెంకట రామారావు సంతోష్ కుమార్ డి సీత లక్ష్మి ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం సమగ్ర అభివృద్ధి కూటమి అభ్యర్థులతోనే సాధ్యం : జిడిపి కన్వీనర్ గుండు శరత్



**భద్రాచలం, (రాజధాని వార్తలు):** భద్రాచలం గ్రామపంచాయతీ సర్వతో ముఖ అభివృద్ధి చెందాలన్నా, శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ పరిసరాలు అభివృద్ధి చెందాలన్న కేవలం బి ఆర్ ఎస్, సిపిఎం, జిడిపి అభ్యర్థుల గెలుపు ద్వారా మాత్రమే సాధ్యమని జిడిపి కన్వీనర్ గుండు శరత్ అన్నారు. మంగళవారం నాడు భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో అల్లూరి సీతారామరాజు నగర్ కాలనీ, జగదీష్ కాలనీ ముత్యాలమ్మ గుడి కాలనీలో కూటమి జిడిపి 17వ వార్డు అభ్యర్థి కణితి రాధ విజయం కాంక్షిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో జిడిపి కన్వీనర్ గుండు శరత్ మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేస్తున్న పార్టీలను గెలిపించాలని పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీ సర్పంచ్ గా మానే రామకృష్ణ ను,17 వార్డ్ అభ్యర్థిగా కణితి రాదను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జిడిపి నాయకులు కొరస చిన్నబాబు, మిడియం నాగమణి, అన్ను, బాల కుమార్, రవి, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యం




**మక్కువ, (రాజధాని వార్తలు):**మక్కువ గ్రామ సచివాలయంలో నేడు ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ఎంపీడీవో అర్జునరావు ఆధ్వర్యంలో సమావేశం జరిగినది. సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు చర్యలు చేపడుతూ వార్తకులతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు గా తెలియజేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిలిపివేయాలని తెలియజేశారు. ఇకపై ప్లాస్టిక్ వాడటం జరిగిన ఎడల భారీ స్థాయిలో జరిమానాలు విధించడం జరుగుతుందని వ్యాపారులకు హెచ్చరించారు. అందరూ కూడా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా అరికట్టేందుకు సహకరించాలని వ్యాపారులను ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ పోలీస్ పంచాయతీ సిబ్బంది సంయుక్తంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఎన్ సూర్యనారాయణ పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్ విలాస్ పోలీస్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## రంగ స్థల కళాకారులకు జెడ్పీ చైర్ పర్సన్ చిన్న శ్రీను ప్రశంస

**విజయనగరం, (రాజధాని వార్తలు):** రంగస్థల రారాజు ఆచంట వెంకట రత్నం నాయుడు దశమ వర్ధంతి సందర్భంగా అచంట ఆర్ట్స్ అకాడమి రావి నాంచారయ్యట్రస్ట్ వారి సంయుక్త నిర్వహణలో దుర్యోధన మయ సభ ఏక పాత్రాభినయ పోటీలు గుంటూరులో నిర్వహించారు. సుమారు 25 మంది ఈ పోటీలలో పాల్గొనగా మన విజయనగరంనకు చెందిన మండా రమేష్ పోటీలలో పాల్గొని ప్రధమ విజేతగా నిలిచారు. దీనికి దినవాహి మురళీధర్ దర్శకత్వం మరియు సంగీతం వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వై.యస్సార్.సీ.పి.జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) చేతుల మీదుగా మెమెంటోను స్వీకరించారు మరియు శ్రీ హర్ష కళానికేతన్ విజయనగరంలో తే 9.12.2025దీన జరుగబోవు శ్రీ ఆర్. టి.నాయుడు (తవిటినాయుడు) 86వ జయంతి సందర్భంగా 1) మయసభ 2) శ్రీ కృష్ణ రాయబారం 3) సత్య హరిశ్చంద్రనాటకం (వారణాశి కాటి శీను) వాల్ పోస్టర్‌ను ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాకారులకు



విజయనగరం పుట్టినిల్లు వంటిదని వారిని ప్రోత్సహించవలసిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. కళారంగానికి విజయనగరంలో మంచి గుర్తింపు ఉందని దానిని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్ష్యులు, నంది అవార్డ్ గ్రహీత వంకాయల మారుతీ ప్రసాద్, కంది త్రినాద్, కందుల గున్నేశ్వరరావు, జి.పి.రాజు, రెడ్డి తిరుపతిరావు, మండా రమేష్, ఎ.టు. జెడ్ రామారావు మొదలగు కళాకారులు పాల్గొన్నారు.

## విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యం : వైసిపి నేత కుంచే రమణారావు

**ఉప్పలగుప్తం, (రాజధాని వార్తలు):** విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని విద్య ద్వారానే ఆర్థిక అసమానతలు తొలగుతాయని విద్యకు పేదరికం అడ్డుకారాదని ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు అన్నారు. ఉప్పలగుప్తం పంచాయతీ పెద్దూరులో పేద కుటుంబానికి చెందిన కొడమంచిలి వెంకటేశ్వరరావు కుమార్తె కృపావతి బిటెక్ మొదటి సంవత్సరం చదువుతుంది. నాలుగు సంవత్సరాల బిటెక్ కోర్సు కొనసాగించేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతుండగా విషయం తెలుసుకున్న రమణారావు కృపావతి చదువు కొనసాగించేందుకు ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం కృపావతి చదువు కొనసాగించేందుకు రమణారావు రూ. 25 వేలు చెక్కును కృపావతికి అందజేసి భరోసా ఇచ్చారు. ఆర్థిక సాయం అందజేసే చదువును ప్రోత్సహిస్తున్న రమణారావుకు ఈ సందర్భంగా కృపా వతి ఆమె కుటుంబ




సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్ర మంలో గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పినిపే జయరాజ్, నేరేడు మిల్లి శ్రీను, నక్కా సంపత్ కుమార్, పందిరి సుబ్బరాజు, గంటా లక్ష్మీప్రసాద్, వినోద్, [illegible] తదితరులు పాల్గొన్నారు.



## పి.గన్నవరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా

**పి. గన్నవరం, (రాజధాని వార్తలు):** అంబేద్కర్ కోనసీమ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసిన మాజీ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు. తన రాజీనామాను ఆమోదించలని ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలకు లేఖ. తను ఏ పార్టీలో చేరబోతున్నాం అనేది త్వరలోనే చెబుతానన్న పి.గన్నవరం మాజీ శాసనసభ్యుడు కొండేటి చిట్టిబాబు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి కరపత్రాల విడుదల

**- సమక విద్యాసంస్థల అధినేత డాక్టర్ కాంతారావు**
**- పూలే అంబేద్కర్ సంఘాల జిల్లా అధ్యక్షులు**

**భద్రాచలం, (రాజధాని వార్తలు):** భారతదేశ ముద్దుబిడ్డ నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి కరపత్రాన్ని విడుదల చేసిన భద్రాచలం ప్రముఖ విద్యా సంస్థల అధినేత, డాక్టర్ కాంతారావు చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామల సత్యం మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్రాజ్, తెలంగాణ సోషలిస్టు విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బుయ్యన వీరబాబు, పాల్గొని తన సేవలను గుర్తించి డాక్టర్ గారికి శాలువాతో సన్మానం చేయడం జరిగింది, వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పూలే అంబేద్కర్ గార్ల ఆశయాల సాధన కోసం నిరంతరం కూలీ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళుతూ నమస్ సమాజం రాజ్యా




ధికారం బహుజనులు అంతిమ లక్ష్యమని వారు తెలియజేసినారు.

# సమగ్ర వివరాలతో సమీక్షా సమావేశానికి హాజరు కావాలి

## - కలెక్టరేట్‌లో ప్రిలిమినరీ భేటీ - జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి





**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఈ నెల 4వ తేదీన జరగ నున్న జిల్లా సమీక్షా సమావేశానికి అధికారులంతా సమగ్రమైన వివరాలతో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశాన్ని సమర్థవంతంగా నిర్వహిం చేందుకు వీలుగా, జాయింట్ కలెక్టర్ సేథు మాధవన్ తో కలిసి మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో ముందస్తుగా ప్రిలిమినరీ సమావేశం నిర్వహిం చారు. జిల్లాలోని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై సమీక్షకు అవసరమైన పూర్తి సమాచారాన్ని సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యంగా గత సమావేశానికి సంబం ధించి యాక్షన్ టేకెన్ రిపోర్ట్‌పై ప్రధానంగా చర్చించారు. తీసుకున్న చర్యలపై ఆరా తీశారు. కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ, సమీక్షా సమావేశంలో ప్రధానంగా ప్రభుత్వ ప్రాధాన్యత పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై వివ రంగా చర్చ జరిగే అవకాశం ఉందని తెలిపారు. దీనికి అనుగు ణంగా, అధికారులు ఆయా పథకాలకు సంబంధించిన డేటా, ఇప్పటివరకు సాధించిన లక్ష్యాలు, మరియు పెండింగ్‌లో ఉన్న పనుల వివరాలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. వ్యవసా యం, నీటి పారుదల, ప్రాజెక్టులు, గృహ నిర్మాణాల పురోగతి, పారిశుధ్యం, వైద్యారోగ్యం, మౌలిక సదుపాయాల కల్పన వేగవం తంపై దృష్టి సారించాలని చెప్పారు. ఖరీఫ్, రబీ సీజన్లలో పంటల



ప్రణాళిక, నీటిపారుదల ప్రాజెక్టుల స్థితిగతులు, ధాన్యం సేకరణ, విద్య, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఆరోగ్యశ్రీ సేవలు అందించే తీరుపై పూర్తి వివరాలు సమర్పించాలనీ సూచిం చారు. జాయింట్ కలెక్టర్ సేథు మాధవన్ మాట్లాడుతూ, జిల్లా సమీక్షా సమావేశంలో నివేదికలు కేవలం సంఖ్యాపరంగా కాకుండా, పథకాల అమలులో క్షేత్రస్థాయి ప్రభావం ఎలా ఉ ందో తెలియజేయాలని సూచించారు. ఏ శాఖ అధికారి అయినా అడిగిన వెంటనే నివేదికను పారదర్శకంగా, వివరంగా సమర్పిం చేందుకు సిద్ధంగా ఉండాలని నొక్కి చెప్పారు. సమయాన్ని వృథా చేయకుండా, ప్రతి శాఖ కేటాయించిన లక్ష్యాల వారీగా నివేదికలు అందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సిపివో పి.బాలాజీ, జిల్లా స్థాయి అధికారులు, అన్ని ముఖ్య శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# భద్రాచలం గ్రామపంచాయతీ 6వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థిగా ఇచ్చాపురపు రాజేశ్వరి



**భద్రాచలం, (రాజధాని వార్తలు):** గౌరవ ఓటరు మహాశయు లారా.... భద్రాచలం గ్రామ పంచాయితీ ఎన్నికలల్లో 6వ వార్డు అభ్యర్థిగా ప్రజల కోసం పోరాడే సామాజిక స్పృహ కల్గిన ఇచ్చా పురపు రాజేశ్వరి అను నన్ను ఆదరించండి..మీ ఓటు – మీ ఆశీర్వాదం – మన వార్డు భవిష్యత్తు కోసం మన 6వ వార్డు అభివృద్ధి మార్గంలో ముందుకు తీసుకెళ్ళేందుకు నా వంతు కృషి చేయాలని సంకల్పించాను అందుకే రాబోయె స్థానిక ఎన్నికల్లో 6వ వార్డు అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాను మీ ఆశిస్సులు, మద్దత్తు, సహకారంతో అధిక మెజారిటీతో గెలిపించి వార్డు అభివృద్ధి పదంలో కలిసి ముందుకు నడిపించగలరని మనస్పూ ర్తిగా కోరుకుంటున్నాను.. అంతేకాకుండా భద్రాచలంలో గల ఆరో వార్లు ఏవేవి సమస్యలు ఉన్నాయో ప్రతి ఒక్క సమస్యను నా భుజాన్ని వేసుకొని నేను చేస్తానని మీకు అందరికి హామీ ఇస్తున్నాను కాబట్టి నన్ను ఒక అక్కగా ఒక చెల్లిగా ఒక ఆడబిడ్డగా నన్ను ఆశీర్వదిస్తారని నాకు ఈ యొక్క అవకాశం కల్పిస్తారని కోరుతున్నాను.

# రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలకు "సాయి గౌతమి" విద్యార్థులు

**గజపతినగరం,(రాజధాని వార్తలు):** రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ రగ్బీ పోటీలకు మండలంలోని సాయి గౌతమ్ హైస్కూల్ కు చెందిన నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.ఎస్. నాయుడు మంగళవారం తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగిన పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈనెల 28, 29, 30 తేదీల్లో పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పొదలకూరులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో అండర్ - 17 బాలుర విభాగంలో బి.సాయి కుమార్, అండర్-17 బాలికల విభాగంలో పి.కావ్య, ఎస్.జాహ్నవి, ఓ.శ్రీవిద్య ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపల్ ఎస్.ఎస్.నాయుడు, వ్యాయామ ఉపాధ్యా




యుడు ఐ.తేజ, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులను అభినం దించారు.

# 12న గజపతినగరం తాలూకా ఎన్జీవోల ఎన్నికలు

**గజపతినగరం,(రాజధాని వార్తలు):** ఈనెల 12వ తేదీన ఏపీ నాన్ గెజిటెడ్, గెజిటెడ్ అధికారుల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 12వ తేదీన గజపతినగరం తాలూకా యూనిట్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధ్యక్షులు, ఎన్నికల అధికారి జే.విక్ట ర్, సహాయ ఎన్నికల అధికారి ఏ.ప్రవీణ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తాలూకా యూనిట్లో 15 పోస్టుల భర్తీకి 5వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యా హ్నం 2 గంటల వరకు నామినేషన్లు స్వీకరణ ప్రక్రియ చేపట్టను న్నట్లు తెలిపారు. గజపతినగరం, బొండపల్లి, దత్తిరాజేరు, మెం టాడ మండలాల గెజిటెడ్, నాన్ గెజిటెడ్ సభ్యులు పాల్గొనాలని కోరారు.

# గ్రీన్ అంబాసిడర్ పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి





**బొండపల్లి/ గజపతినగరం, (రాజధాని వార్తలు):** బొండపల్లి మం డలంలోని గ్రీన్ అంబాసిడర్‌లకు పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మండల గ్రీన్ అంబాసిడర్‌లు మంగళవారం నాడు స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ధర్నా సందర్భంగా జిల్లా సిఐటియు ఉపాధ్యక్షురాలు వి.లక్ష్మి మాట్లా డుతూ గతంలో వలె 6000 రూపాయల జీతం నేరుగా కార్మికుల అకౌంట్లోకి ప్రభుత్వమే వేయాలని ఆమె డిమాండ్ చేశారు. గ్రీన్ అంబాసిడర్లకు పెండింగ్‌లో ఉన్న జీతాలను తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా హెల్త్ అలవెన్సులు నాలుగు వేల రూపాయలు జీవోను అమలు చేయాలని ఆమె కోరారు. ధర్నా అనంతరం ఏ.వో తులసీ దాస్, డిప్యూటీ ఎంపీడీ వోలు ఏ.రఘుపతిరావు, జి జనార్ధన్‌రావులకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. రాచ కిండాం, కొండ కిండాం, కిండాం అగ్రహారం గ్రామాల కార్మికులకు 10 నుంచి 12 నెలల వరకు జీతాలు చెల్లించలేదని వాటిని తక్షణమే చెల్లించాలని వి లక్ష్మి వినతి పత్రం ద్వారా కోరారు. మండల అధికారులు స్పం దించి జీతాలు ఇచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వి లక్ష్మి మాట్లాడుతూ కనీస వేతనం ఇవ్వకుండా కేవలం 6000 రూపాయలతో జీవనం సాగించడం అంటే చాలా దయనీయమైన స్థితిలోకి జీవితాలను నెట్టడమేనని ఆమె పేర్కొ న్నారు. గ్రామాలను శుభ్రం చేసి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న గ్రీన్ అంబాసిడర్లపై దుర్మార్గంగా వ్యవహరించడం తగదని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి నూకరాజు కే.శ్రీను, ఎం. సత్యనారాయణ, టీ.రామారావు, జి.సన్యాసమ్మలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులకు భూసేకరణ వేగంగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి





**విజయనగరం, (రాజధాని వార్తలు):** జిల్లాలో పలు జాతీయ ప్రాజె క్టులకు చేపట్టిన భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భూసేకరణపై తమ ఛాంబర్లో వివిధ శాఖల అధికారులతో మంగళవారం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జాతీయ రహదారి 130 (సిడి), జాతీయ రహదారి 516(బి), రైల్వే ఆర్ ఓబిలు, జి.సిగడాం-విజయనగరం మూడో రైల్వే లైన్, కొత్తవ లస-విజయనగరం నాలుగో రైల్వేలైన్ తదితర ప్రాజెక్టులకు భూసేకరణపై సమీక్షించారు. భూసేకరణ ప్రకటన, పరిహారం చెల్లింపు తదితర అంశాలపై ఆరా తీశారు. వీటన్నిటినీ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ ప్రాజెక్టుకు నిర్ణీత కాలవ్యవధిని నిర్ణయించుకొని, నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేధుమాధవన్, ఆర్‌డిఓలు డి.కీర్తి, సత్యవాణి, రామ్మోహన్, ఈసెక్షన్ సూపరింటెండెంట్ తాడ్డి గోవింద, ఆయా శాఖల అధికారులు, రెవన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అభ్యుదయం సైకిల్ యాత్ర







**మక్కువ, (రాజధాని వార్తలు):** డ్రగ్స్ రహిత రాష్ట్రమే లక్ష్యంగా పాయకరావుపేట నుండి ఇచ్చాపురం వరకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో అభ్యుదయంసైకిల్ యాత్ర ఈరోజు మండలంలో శంబర గ్రామం నుండి మక్కువ జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవ రణలో జరిగే మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు వాటి నిరోధకత సమూలంగా అరికట్టేందుకు తలపెట్టిన కార్యక్రమా వేదిక వద్దకు అభ్యుదయం సైకిల్ ర్యాలీ చేరుకుంది. గంజాయి మరియు ఇతర అసాంఘిక కార్యక్రమాలు గురించి సమాచారం తెలిస్తే వెంటనే 1972 కు 100/112 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, రహస్యంగా మీ వివరాలను కాపాడుతూ కఠిన చర్యలు తీసుకుంటాం. స్వచ్ఛమైన మనసులు మాదకద్రవ్యాల రహిత సమాజమే మన లక్ష్యం. గంజాయికి స్వస్తి పలికి ఆరోగ్య కరమైన జీవితానికి స్వాగతం తెలుపుదాం. మన యువతే మన భవిష్యత్తు. ఈ కార్యక్రమం ద్వారా విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్ర మంలో కొరియా సీఐ క్రాంతి కుమార్ సాలూరు రూరల్ ఎస్సై నరసింహమూర్తి హెల్త్ ఆఫీసర్ శివకుమార్ ఈగల్ సిబ్బంది స్థానిక మండల నాయకులు ప్రజలు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అభ్యుదయం సైకిల్ యాత్ర అను విజయవంతం చేశారు. ఈ యాత్ర రేపు మక్కువ నుంచి ప్రారంభం అవుతుంది.

# రోడ్డు ప్రమాదాల నివారణకై జంగిల్ క్లియరెన్స్ : ఎస్సై యు.మహేష్

**బొండపల్లి/ గజపతినగరం, (రాజధాని వార్తలు):** రోడ్డు ప్రమా దాల నివారణకు స్థానిక ఎస్సై యు.మహేష్ ఆధ్వర్యంలో మంగళ వారం పోలీసులు నివారణ చర్యలు చేపట్టారు. మండలంలోని దేవుపల్లి గ్రామం నుంచి పని గ్రామం వరకు సుమారు ఆరు కిలో మీటర్ల మేర రోడ్డుకు ఇరువైపులా ఏపుగా పెరిగిన పొదలను, మొక్కలను తొలగించే కార్యక్రమాన్ని ఎస్సై యు.మహేష్ పోలీసుల ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ మార్గంలో మలుపులు ఎక్కువగా ఉండటం వలన, మలుపుల వద్ద వ్యతిరేక దిశలలో వాహనాలు కనిపించకపోవడం వల్ల ప్రమాదాలు జరగడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఎస్.ఐ యు మహేష్ అన్నారు. తమ సిబ్బంది సహకారంతో సుమారు ఆరు కిలోమీటర్లు వరకు రోడ్లకు ఇరువైపులా ఉన్న పొదలను, మొక్కలను తొలగించడం జరిగిం దని ఎస్.ఐ యు.మహేష్ అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మొక్కల తొలగింపు ఎంతగానో ఉపయోగపడుతుందని ఎస్సై



యు.మహేష్ విలేకరులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎష్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# తల రాతను మార్చేది విద్యే

## - విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యం : వైసిపి నేత కుంచే రమణారావు




**అమలాపురం, (రాజధాని వార్తలు):** తలరాతను మార్చేది విద్యేనని విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని ఆమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు అన్నారు. విద్య ద్వారానే ఆర్థిక అసమానతలు తొలగుతాయని విద్యకు పేదరికం అడ్డుకారాదని ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలని రమణారావు అన్నారు. ఉప్పలగుప్తం పంచాయతీ పరిధిలోని పెద్దూరులో పేద కుటుంబానికి చెందిన కొడమంచిలి వెంకటేశ్వరరావు కుమార్తె కృపావతి బిటెక్ మొదటి సంవత్సరం చదువుతుంది. నాలుగు సంవత్సరాల బిటెక్ కోర్సు కొనసాగించేందుకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న రమణారావు కృపావతి చదువు కొనసాగించేందుకు ముందుకు వచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం కృపావతి చదువు కొనసాగించేందుకు రమణారావు రూ. 25 వేలు చెక్కును కృపావతికి అందజేసి భరోసా ఇచ్చారు. ఆర్థిక సాయం అందజేసి చదువును ప్రోత్సహిస్తున్న రమణారావుకు కృపావతి ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్ సీడ్ ఫౌండేషన్ సభ్యులు పినిపే జయరాజ్, నేరేడుమిల్లి శ్రీను, నక్కా సంపత్ కుమార్, పందిరి సుబ్బరాజు, గంటా లక్ష్మీప్రసాద్, వినోద్, జోసెఫ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# గొర్రిపూడి గ్రామంలో పరిశుభ్రత పర్యవేక్షణ

## - "మన గ్రామ శుభ్రత మనందరి బాధ్యత" : డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు





**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలం గొర్రిపూడి గ్రామంలో పరిశుభ్రత పనులపై డిప్యూటీ ఎంపీడీవో సలాది వెంకట శ్రీనివాసరావు మంగళవారం పర్యవేక్షించారు. గ్రామంలో ఇంటింటి చెత్త సేకరణపై అవగాహన సదస్సును ఏర్పాటు చేసి, గ్రామస్థులకు పరిశుభ్రత ప్రాముఖ్య తను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు ప్లాస్టిక్ వ్యర్థాలను రోడ్లపై లేదా డ్రైనేజీల్లో వేయకుండా ప్రత్యేకంగా భద్రపరచాలని సూచించారు. ఒకసారి వాడే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందని గుర్తించారు. తడి, పొడి చెత్తను వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందిస్తే గ్రామం మరింత శుభ్రంగా, ఆరోగ్యకరంగా మారుతుందన్నారు. తదనంతరం గ్రామంలోని సంపద సృష్టి కేంద్రాలను సందర్శించారు. తడి, పొడి చెత్తను వేరు చేయడం ద్వారా పునర్వినియోగ అవకాశాలు పెరుగుతాయని, ఇది పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడుతుందని చెప్పారు. గ్రామ పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, శుభ్రమైన గ్రామాల ద్వారానే ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్. వీరబాబు, పారిశుద్ధ్య కార్మికులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సఖి వన్ స్టాప్ సెంటర్ వాహనాన్ని ప్రారంభించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి



**తిరుపతి, (రాజధాని వార్తలు):** సమాజంలో హింసకు గురి అవుతున్న మహిళలు ఎవరైనా సరే సఖి వన్ స్టాప్ ప్రతినిధి కదిలించే వార్త సెంటర్‌ను ఆశ్రయించవచ్చునని జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం తిరుపతి కలెక్టరేట్ ప్రాంగణం నందు సఖి వన్ స్టాప్ సెంటర్ వాహనాన్ని జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖ మంత్రి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌తో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, సూళ్ళూరుపేట ఎంఎల్ఏలు ఆరణి శ్రీనివాసులు, నెలవల విజయశ్రీ, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్,రాష్ట్ర క్లీన్ అండ్ గ్రీన్, బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, డిఆర్ఓ నరసింహులు, ఐసిడిఎస్ పిడి వసంత బాయి, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి మాట్లాడుతూ ఆపదలో ఉన్న సమాజంలో హింసకు గురి అవుతున్న మహిళలకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం సఖి వన్ స్టాప్ సెంటర్‌ను తిరుపతి గవర్నమెంట్ మెటర్నరీ హాస్పిటల్ నందు ఏర్పాటు చేసిందని, ఆపదలో ఉన్న మహిళలు ఎవరైనా సరే వన్ స్టాప్ సెంటర్‌ని ఆశ్రయించవచ్చున్నారు. మహిళలకు ఉమెన్ హెల్ప్ లైన్ 181 కూడా ఉచితంగా కలదని తెలిపారు. సఖీ వన్ స్టాప్ సెంటర్ నందు మహిళలకు ఉచితంగా కౌన్సిలింగ్, లీగల్లేడు, పోలీసు సహాయము, వైద్య సహాయము మరియు షెల్టర్ కూడా ఇవ్వబడుతుందన్నారు.

# చేనేత కార్మికులను ఆదుకోవాలి

## - ఏపీ చేనేత కార్మిక జిల్లా కన్వీనర్ శ్రీనివాసులు



**గూడూరు, (రాజధాని వార్తలు):** గూడూరు డివిజన్లో తుఫానుల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న చేనేత కార్మికులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ రాయవరపు శ్రీనివాసులు డిమాండ్ చేశారు. గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నియోజకవర్గ చేనేత కార్మిక సంఘ నాయకులతో కలిసి వారు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఏ.ఓకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ రాయవరపు శ్రీనివాసులు మాట్లాడుతూ గత అక్టోబర్ నెల నుండి తుఫానుల కారణంగా కురిసిన భారీ వర్షాలకు చేనేత మగ్గం గుంటల్లో నీరు చేరి నియోజకవర్గంలోని గూడూరు, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లోని గ్రామాల్లో ఉన్న చేనేత కార్మికులు పనులు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఓటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు చేనేత కుటుంబాలకు సంవత్సరానికి 25.వేల రూపాయలు నగదు, 200 యూనిట్ల కరెంటు ఇస్తామని హామీ ఇచ్చారని, ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు న్యాయం చేసి, ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘాల నాయకులు నారా వెంకటప్పయ్య, జె మురళి, కన్న బ్రహ్మయ్య, నారాయణ, గురుబాబు, కటికాల శ్రీనివాసులు, సిహెచ్ వెంకటేశ్వర్లు, జక్కం విశ్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan